

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా


సంపుటి : 7 సంచిక : 286 శుక్రవారం 18- 09 - 2026 ఎడిటర్ : బరిగెల శివ ■ పేజీలు : 8 ■ వెల : 5.00

పబ్లిషర్స్ : తెలంగాణ హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూర్, తమిళనాడు చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్










- భూరికార్డుల మాయం ఎవరి పని.
- తెలంగాణలో చెరువుల కబ్జాలపై దిక్కులేదు.
- 22/ఏ నిషేధిత జాబితా ఎవరికి మేలు చేస్తుంది.
- రాజకీయ నాయకుల అఫిడవిట్లకు అస్తులకు పొంతనలేదు.
- అక్రమంగా సంపాదించుకున్న ఆస్తులపై కొట్లాడుకుంటున్నారు.
- తెలంగాణ ఆస్తులను తాకట్టు పెడుతున్నారు.
- ఆర్టీసీ ఆస్తులన్నీ వేలంపాలయ్యాయి.
- హైదరాబాదులో ఎక్కడ చూసినా భూకబ్జాలే.
- అసెంబ్లీ సాక్షిగా అక్రమ ఆస్తుల బోగోతాలు బట్టబయలు అవుతున్నాయి.
- ఎన్నికల అఫిడవిట్లో చంద్రబాబుకు కారు లేదు కానీ లక్ష కోట్ల కాస్తపరుడు.
- 10 ఏళ్ల భూ కబ్జాలకు మూడేళ్ల భూకబ్జాలు సరి సమానమైపోతున్నాయి.
- డాక్టర్ బరిగెల శివ

# ఖరీదైన భూములను కొల్లగొట్టారు

## ప్రతి జిల్లాలో ప్రభుత్వ భూములన్ని కబ్జాలపాలయ్యాయి



హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

తెలంగాణ రాష్ట్రంలో భూ ఆస్తుల అక్రమ సంపాదనను అసెంబ్లీ సాక్షిగా బట్టబయలు చేసుకోవడం తెలంగాణ రాష్ట్రానికి పట్టిన దరిద్రమని డాక్టర్ బరిగెల శివ హెచ్చరించారు. కాలయాపన రాజకీయాలతో కాలం వెలబుచ్చుతూ టైం పాస్ రాజకీయాలతో తెలంగాణ రాష్ట్రానికి తలవంపులు తీసుకొస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.12 సంవత్సరాల తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో పాలకుల ఆస్తులు ఉన్నతంగా పెరిగాయని అవి రాష్ట్ర ప్రజల జీవన విధానంపై ఎనలేని విధమైన ప్రభావాన్ని చూపించాయని గుర్తు చేశారు.స్థిరాస్తుల సంపాదనలో భాగంగా రాజకీయ అధికారాలను పెద్ద ఎత్తున వాడుకున్నారని గుర్తు చేశారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో 2016లో పిఓటి ఆక్ట్ సవరణ చేయబడ్డాక రాష్ట్రంలో భూముల విలువలు ఎక్కడ లేనంతగా పెరిగిపోయాయని రాష్ట్రంలోని రెవెన్యూ శాఖను ప్రధానంగా తీర్చిదిద్దడానికి అప్పటి పాలకులు భూముల రేట్లను రిజిస్ట్రేషన్ రేట్లను అమాంతంగా పెంచేసారని గుర్తు చేశారు.2018లో రెండవసారి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేశాక 29 అక్టోబర్ 2020 నాడు ధరణి చట్టాన్ని తీసుకువచ్చి తెలంగాణ రెవెన్యూ భూచట్టాలు,భూ రికార్డుల సంస్కరణలను పూర్తిగా మార్చేశారని పేర్కొన్నారు.అదే సందర్భంలో లక్షల ఎకరాల అసైన్డ్ భూములు,భూదాన్ భూములు అడవి శాఖ భూములు చెరువుశిఖం భూములు పడావు భూములు, గ్రామ శివార్లలో సరిహద్దుల భూములు ఈ విధంగా చెప్పుకుంటూ పోతే లక్షల కొద్ది ఎకరాలకు తెలంగాణ ధరణి పోర్టల్ ఆధారంగా ప్రజాప్రతినిధుల పేర్లతో వాళ్ళ కుటుంబ సభ్యుల పేర్లతో, అధికారుల పేర్లతో,వాళ్ల కుటుంబ సభ్యుల పేర్లతో,వ్యాపారవేత్తల పేర్లతో వాళ్ళ కుటుంబ సభ్యుల పేర్లతో, పట్టాలుగా మారిపోయాయని వాటిని రాజకీయ పాలకులు వ్యాపారవేత్తలు అధికారులు అంతా కలిసికట్టుగా భూ ఆక్రమణలకు పాల్పడ్డారని గతంలో విచ్చలవిడిగా ఆరోపణలు రావడం గమనార్ధం అన్నారు.ధరణి చట్టాన్ని అనధికార హోదా కలిగిన ఇతర దేశానికి చెందిన సంస్థకు అప్పగించి రహస్యంగా ఉంచబడిన తెలంగాణ రాష్ట్ర ప్రజల భూఆస్తుల డేటాను ఇతర దేశస్థులకు కట్టబెట్టారని ప్రస్తుత ప్రభుత్వం అప్పుడు ప్రతిపక్షంలో ఉండి విపరీతంగా గొడవలకు దిగారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.14 ఏప్రిల్ 2025న కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి అనే చట్టాన్ని ప్రవేశపెట్టి భూ రికార్డుల సుద్దీకరణతో పాటు ధరణి చట్టం స్థానంలో భూభారత్ని ప్రవేశపెట్టి తెలంగాణ రెవెన్యూ చట్టాలను ప్రతిష్టపరుస్తూ ప్రజల భూముల హక్కులకు రక్షణ కల్పించే విధంగా భూసమస్యల శాశ్వత పరిష్కార మార్గానికి సులభతరమైన పద్ధతులను అమలులోనికి తీసుకొస్తున్న అంటూ భూభారత చట్టాన్ని పటిష్ట పరుస్తున్నామని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పాలకులు పెద్ద ఎత్తున ప్రచారాలు చేసుకుంటుండగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ భూ భరతి చట్టాన్ని భూదోపిడి చట్టంగా తెలంగాణ అధికార పార్టీ ప్రవేశపెట్టారని తీవ్రమైన వ్యతిరేక ప్రచారం చేస్తూ భూభారతి చట్టం ద్వారా జరుగుతున్న భూదోపిడిని భూకబ్జాలను ఎక్కడికక్కడే ఎండగడుతూ తెలంగాణ ప్రజలకు భూభారతి చట్టం వల్ల కలుగుతున్న తీవ్రమైన అన్యాయాలను ప్రజలకు తెలియజేస్తున్నారన్నారు.

**భూ కబ్జాలను బయటకు తీసేదెప్పుడు.**

కబ్జాల రూపంలో మాయమైన భూముల సంగతి ఏందంటు ప్రభుత్వాలను తెలంగాణ ప్రజలు సూటిగా నిలదీస్తున్నారని గుర్తు చేశారు.హైదరాబాదులో నిర్మించబడిన పరిశ్రమలకు ప్రభుత్వ భూములను లీజ్ ఇవ్వడమే కాకుండా ప్రభుత్వా లాదీనంలో నిర్మించబడుతున్న ప్రభుత్వ రంగ సంస్థలకు భూ ములను కేటాయిస్తూ ఖరీదైన భూములు ప్రభుత్వాలు ఆధీన ంలో పెట్టుకొని తమ తమ అనుచర అనుకూల వర్గాలకు టెండర్ల రూపంలో పరిశ్రమల అభివృద్ధి పేర్ల మీద తక్కువ రేట్లకు ధారాధత్తం చేస్తున్నారని మండిపడ్డారు.ధరణి చట్టమై న భూభారతి చట్టమైన ధనికులకు రాజకీయ నాయకులకు ప్రభుత్వ పాలకులకు ప్రభుత్వ అధికారులకు మాత్రమే ఉన్నత స్థాయిలో ఉపయోగకరంగా ఉందని పేదవాళ్లకు అలాంటి చట్టాల వల్ల ఏ విధమైన ఉపయోగం జరిగిన దాఖలు లేవని ఘాటుగా స్పందించారు.తెలంగాణ రాష్ట్రంలో భూభారతి చట్టం మొరాయిస్తున్న ప్రతి జిల్లాలో వేలవేల ఎకరాల భూమి మాయమైపోతుందని

రెవెన్యూ కార్యాలయాలలో ఉన్న రికార్డులను మాయం చేస్తూ దొంగ రికార్డులు సృష్టించుకుంటూ భూముల కబ్జా లకు పాల్పడుతున్నారని తెలంగాణ ప్రజలు తీవ్రంగా విమ ర్శిస్తున్నారని గుర్తు చేశారు.ఢిల్లీలో ఒక ప్రధాన సంస్థకు తెలంగాణ భూభారతి చట్టాన్ని కట్టబెట్టడం అది కూడా కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని సంస్థకు కట్టబెట్టడం వల్ల తెలంగాణ భూ ఆస్తుల చట్టం కేంద్రం లోని బిజెపి చేతిలో పావుగా మారి పోయిందని అందువల్లనే తెలంగాణ రాష్ట్రంలో అటు కూటమి ప్రభుత్వం ఇటు తెలంగాణలో బిజెపి,అధికార కాంగ్రెస్ పార్టీ కావలసినంత భూఆస్తులను సంపాదించుకుంటూ తెలం గాణ భూములతో వ్యాపారాలు చేస్తు న్నారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబా బు నాయుడు తన రాజకీయ ఎన్నికల అఫిడవిట్లో తనకు సొంత కారు లేదని లిఖితపూర్వకంగా రాసిచ్చి బహిరంగ సభలో లక్ష కోట్లకు ఆస్తిపరున్నంటూ ప్రజా సమక్షంలో ప్రకటించడం గమనిస్తు ండగా అక్రమాస్తులపై తనకు ఎంతటి మోజు ఉందో తెలిసి పోతు ంది అన్నారు.భూభారతి చట్టం ఆధారంగా ప్రతి జిల్లాలో అగ్రి కల్చర్ నాన్ అగ్రికల్చర్ భూములు రిజిస్ట్రేషన్ చేయబడిన విధా నంపై అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో భూభారతి చట్టం అను సరిస్తూ విపరీతమైన భూదోపిడి జరుగుతుందని ఆలయాళ భూములలో విశ్వవిద్యాలయాల భూములలో కనురెప్ప పాటులో విలువ గల భూములను కబ్జాల రూపంలో మాయమైపో తున్నా యని హెచ్చరించారు.అధికారులే భూ కబ్జాదారుల పాత్రను పోషి స్తుంటే భూములను కాపాడే నాథుడు ఎవడంటూ సూటిగా ప్రశ్ని ంచారు.మొత్తం మీదగా అధికారులు నాయకులు పాలకులు అంతా ఏకమై కలిసికట్టుగా తెలంగాణ భూములను వ్యాపారాల కోసం వాడుకుంటున్నారని అన్ని జిల్లాలలో అన్ని మండల కేం దాలలో అన్ని ప్రాంతాలలో విచ్చలవిడిగా భూకబ్జాలు జరుగుతు న్నాయని వాటికన్నిటికి రక్షణ లేకుండా పోతుందని స్పష్టం చేశారు.

**నిషేధిత భూముల వివరాలు ఎక్కడ.**

ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా మొదట ..

మిగతా 2లో..

## భూములపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి

సిద్ధిపేట, సెప్టెంబర్ 17,(జై భీమ్ న్యూస్)



కబ్జాకు గురైన ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూముల అన్యాక్రాంతంపై ప్రభుత్వం తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని బీజేపీ నేత, మెదక్ ఎంపీ రఘు నందన్ రావు డిమాండ్ చేశారు.'కేసీఆర్ ఫాంహౌజ్ పరిధిలో ప్రభుత్వ భూములు ఉంటే ప్రభుత్వం 30 నెలలుగా ఎందుకు చర్యలు తీసుకోవడంలేదు.. ఎవరిపైనా కక్ష సాధింపు చర్యలకు పాల్ప డడం లేదనే పేరు తెచ్చుకో వడానికి ముఖ్యమంత్రి మౌనంగా ఉన్నారా.. లేదంటే.. ఆ ధరణి రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి కంట్రోల్ చేయలేనంత గొప్పదా.. 'అని రఘు నందన్ రావు నిలదీశారు.ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ వ్యక్తులు అనుభవిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని ఎంపీ ప్రశ్నించారు. తప్పు చేసిన అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. 1954 పహాని, చౌఫస్లాలను పరిశీలిస్తే ఎవరి భూమి ఎంతో తెలిసిపోతుంద న్నారు. ఒకవేళ దళితులు, బలహీన వర్గాలు 325 సర్వే నెంబర్లోని 388 ఎకరాల కబ్జా భూమిలో ఉన్నారని తెలిస్తే.. వారికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ వ్యవహారాన్ని సాగదీయకుండా.. అక్రమార్కులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## విద్యా రంగంలో చరిత్రాత్మక మార్పు..

హైదరాబాద్, సెప్టెంబర్ 17 (జై భీమ్ న్యూస్)



హైదరాబాద్, తెలంగాణను 'గ్లోబల్ నాలెడ్జ్ హబ్'గా తీర్చిదిద్దే లక్ష్యంతో యునైటెడ్ కింగ్‌డమ్ (ఖఖ) బిజినెస్ స్కూల్స్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యావ్యవస్థ, పరిశ్రమలు, భవిష్యత్తు పెట్టుబడులపై సీఎం సంచలన ప్రకటనలు చేశారు.ఈ ఏడాది డిసెంబర్ నుంచి హైదరాబాద్ వేదికగా ప్రముఖ 'హార్వర్డ్ ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కోర్సులు' ప్రారంభం కానున్నాయని సీఎం స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీలో ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఎంఐటీ, పర్డ్యూ వంటి అగ్రగామి వర్సిటీల ఆఫ్‌షోర్ క్యాంపస్‌ల ఏర్పాటుపై దృష్టి సారించినట్లు తెలిపారు. హార్వర్డ్, ఎంఐటీ, లండన్ యూనివర్సిటీలతో కలసి ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్‌లు, డ్యూయల్ డిగ్రీలు, ఫ్యాకల్టీ ట్రైనింగ్, సంయుక్త పరిశోధనలకు భాగస్వామ్యాలు కుదుర్చుకుంటున్నట్లు వివరించారు.'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' ద్వారా రాష్ట్ర యువతకు అంత ర్జాతీయ స్థాయి నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ఫ్యూ చర్ సిటీలో పెట్టుబడులకు గ్లోబల్ కంపెనీలు ఆసక్తి చూపు తున్నాయని.. టీసీఎస్ రూ. 70,000 కోట్లతో ఏఐ,డేటా సెంటర్ నిర్మించనుందని వెల్లడించారు. అలాగే అమెజాన్ ఇప్పటికే భారీ పెట్టుబడితో డేటా సెంటర్ నిర్మాణం చేపట్టిందని పేర్కొన్నారు. ప్రపంచ స్థాయి యూనివర్సిటీలు, ఫార్చ్యూన్-500 కంపెనీలను తెలంగాణకు తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. తెలంగాణను 2034 నాటికి వి1 ట్రిలియన్, 2047 నాటికి వి3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ధ్యేయమని సీఎం పునరుద్ఘాటించారు.డిసెంబర్‌లో జరగనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026'కు యూకే ప్రతినిధులను సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. విద్య, ఆధునిక నైపుణ్యాలు, పారిశ్రామిక అనుసంధానంతో తెలంగాణ రూపురేఖలు మార్చేందుకు ప్రణాళి క సిద్ధం చేసినట్లు వెల్లడించారు.



## స్కూల్‌లో ఫుడ్ పాయిజన్.. విద్యార్థులకు అస్వస్థత

సంగారెడ్డి, సెప్టెంబర్ 17,(జై భీమ్ న్యూస్)

జిల్లాలో 15 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మునిపల్లి మండలం పెద్దలోడి జెడ్పీ హెచ్‌ఎస్‌లో ఈ ఘటన చోటు చేసు కుంది. (గురువారం) మధ్యాహ్నం వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు విద్యార్థుల కోసం బిర్యానీ తెచ్చారు. అంతా కలిసి సరదాగా మాట్లాడుకుంటూ భోజనం చేశారు. విద్యార్థులతో పాటు వైస్ ప్రిన్సిపాల్ కూడా బిర్యానీ తిన్నారు. కాసేపటికే విద్యార్థులు, వెంకటేశ్వర్లు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే వారిని చికిత్స నిమిత్తం సదాశివపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అయితే వెంకటేశ్వర్లు పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. దీంతో ఆయనను మెరుగైన చికిత్స కోసం సంగారెడ్డి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. స్కూల్ సిబ్బంది ఇచ్చిన సమాచారం మేరకు విద్యార్థుల తల్లిదండ్రులు హుటాహుటిన ఆస్పత్రికి చేరుకున్నారు. తమ పిల్లల పరిస్థితి చూసి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం సదాశివపేట ప్రభుత్వాస్పత్రిలో విద్యార్థులకు చికిత్స కొనసాగుతోంది.

## రచయిత హమారా ప్రసాద్‌పై చట్టపరమైన

# చర్యలు తీసుకోవాలి




హన్మకొండ, 17 సెప్టెంబర్ (జై భీమ్ న్యూస్)

భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్‌ను అవమానించే విధంగా, ఆయన ప్రతిష్ఠను దెబ్బ తీసేలా "కల్పిత నాయకుడు" అనే తెలుగు పుస్తకంలో అభ్యంతరకరమైన విషయాలను రాసి, ప్రచురించి, ప్రచారం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రచయిత హమారా ప్రసాద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాకతీయ విశ్వవిద్యాలయం ఎస్సీ/ఎస్టీ ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం ప్రతినిధులు కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌లో స్టేషన్ హౌస్ ఆఫీసర్ సుంకరి రవికుమార్‌కు ఫిర్యాదు సమర్పించారు. పుస్తకంలోని అభ్యంతరకరమైన అంశాలపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను నిర్ధారించి, చట్టపరంగా వర్తించే నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదులో పుస్తకంలోని పూర్తి విషయాలను పరిశీలించడంతో పాటు దాని ప్రచురణ, పంపిణీ, ప్రచారం వెనుక ఉన్న పూర్తి నేపథ్యాన్ని దర్యాప్తు చేయాలని సంఘం కోరింది. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), 2023లోని సెక్షన్ 196, సెక్షన్ 353, సెక్షన్ 356, సెక్షన్ 299 తదితర నిబంధనలు ఈ వ్యవహారంలో వర్తిస్తాయా అనే అంశాన్ని పరిశీలించాలని పోలీసుల దృష్టికి తీసుకెళ్లింది. వివిధ వర్గాలు, కులాలు లేదా సమాజాల మధ్య శత్రుత్వం, విద్వేషం లేదా అసమరసతను ప్రోత్సహించే చర్యలకు సంబంధించిన సెక్షన్ 196, ప్రజల్లో భయం లేదా అలారం కలిగించే విధంగా తప్పుడు సమాచారం, పుకార్లు లేదా నివేదికల ప్రచురణ, ప్రసారానికి సంబంధించిన పరిస్థితులకు వర్తించే సెక్షన్ 353, ఒక వ్యక్తి ప్రతిష్ఠకు హాని కలిగించే విధంగా మాటలు, రచనలు లేదా ప్రచురణల ద్వారా పరువు నష్టం కలిగించే అంశాలకు సంబంధించిన సెక్షన్ 356, మతపరమైన భావాలను ఉద్దేశపూర్వకంగా, దురుద్దేశపూర్వకంగా దెబ్బతీయడానికి సంబంధించిన సెక్షన్ 299లను పుస్తకంలోని నిర్దిష్ట అంశాల ఆధారంగా పరిశీలించాలని సంఘం కోరింది. అయితే ఏ సెక్షన్ వర్తిస్తుంది, నేరం ఏర్పడుతుందా లేదా అనే విషయాన్ని పుస్తకంలోని పూర్తి కంటెంట్, సందర్భం, ఉద్దేశం, ప్రచారం జరిగిన విధానం, అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించిన అనంతరం పోలీసులు, న్యాయ అధికారులు నిర్ణయించాల్సి ఉంటుందని సంఘం పేర్కొంది. డా. బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహనీయుడని, ప్రముఖ పండితుడు, సామాజిక సంస్కర్తగా, సామాజిక న్యాయం కోసం జీవితాంతం కృషి చేసిన జాతీయ నాయకుడని ఎస్సీ/ఎస్టీ ఉద్యోగుల సంఘం పేర్కొంది. సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం, అణగారిన వర్గాల హక్కుల కోసం అంబేద్కర్ చేసిన కృషి చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందని తెలిపింది. అలాంటి చారిత్రక వ్యక్తిత్వానికి సంబంధించిన పుస్తకంలో ఉపయోగించిన పదజాలం, వ్యాఖ్యలు ప్రజల భావోద్వేగాలను ప్రభావితం చేసే అవకాశం ఉన్నందున వాటిని చట్టపరమైన కోణంలో సమగ్రంగా పరిశీలించాలని సంఘం కోరింది. అలాగే పుస్తకానికి సంబంధించిన ముద్రిత, డిజిటల్ ప్రతులు, ప్రచురణకర్త వివరాలు, ముద్రణకు సంబంధించిన రికార్డులు, పంపిణీ వివరాలు, సోషల్ మీడియా ప్రచారం, వీడియోలు, పోస్టులు, ఇతర ప్రచార సామగ్రి తదితర ఆధారాలను సేకరించి పరిశీలించాలని పోలీసులను కోరారు. పుస్తకంలోని అభ్యంతరకరమైన విషయాలు ఏ సందర్భంలో ప్రచురించబడ్డాయి, వాటి ప్రచారం ఏ విధంగా జరిగింది, ఎవరెవరు ప్రచారంలో భాగమయ్యారు అనే అంశాలను కూడా దర్యాప్తులో భాగంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా శాంతి, సామాజిక సామరస్యం కాపాడే విధంగా ఈ వ్యవహారంపై నిష్పక్షపాతంగా, సమగ్రంగా విచారణ జరిపి, ఆరోపణలు వాస్తవమని దర్యాప్తులో తేలితే చట్టప్రకారం బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కాకతీయ విశ్వవిద్యాలయం ఎస్సీ/ఎస్టీ ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. పుస్తకంలోని పూర్తి విషయాలను సందర్భానుసారంగా పరిశీలించి, వాస్తవాలు, ఆధారాల ఆధారంగా చట్టపరమైన నిర్ణయం తీసుకోవాలని పోలీసులను కోరింది. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుల్లా శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పి. భాస్కర్, ఎన్. కిరణ్ కుమార్, సహాయ కార్యదర్శి భూక్యా రాజు, వై. బాబు పాల్గొన్నారు.




### తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట

## చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి

హన్మకొండ, 17 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చి, భావితరాలకు వాస్తవ చరిత్రను అందించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు.) తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ కో–కన్వీనర్ పి. అనూష డిమాండ్ చేశారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రలో 1948 సెప్టెంబర్ 17కు సంబంధించిన పరిణామాలను తమ దృక్కోణంలో వివరిస్తూ, గురువారం హనుమకొండలోని అశోక సెంటర్‌లో ఉన్న ఒకేషనల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పిడిఎస్‌యు. ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. అనంతరం పి. అనూష మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో కుల, మతాలకు అతీతంగా దోపిడీ, పీడన, అణిచివేతలకు వ్యతిరేకంగా భూమి, భుక్తి, విముక్తి లక్ష్యాలతో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం కొనసాగిందని పేర్కొన్నారు. ఈ పోరాటానికి సంబంధించిన చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చి విద్యార్థులకు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. 1948 సెప్టెంబర్ 17న నైజాం పాలన ముగింపు, అనంతరం చోటుచేసుకున్న పరిణామాలపై చరిత్రను రాజకీయ ప్రయోజనాల కోసం వివిధ పాలకవర్గ పార్టీలు భిన్న రీతుల్లో వివరిస్తున్నాయని అనూష ఆరోపించారు. కొందరు దీనిని విలీనంగా, మరికొందరు విమోచనగా, ఇంకొందరు స్వాతంత్ర్యంగా పేర్కొంటూ తెలంగాణ చరిత్రను వేర్వేరు విధాలుగా ప్రజలకు వివరిస్తున్నారని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ద్వారా సాధించిన విజయాలను ఆపరేషన్ పోలో అనంతరం భారత సైనిక చర్యలు ప్రభావితం చేశాయని ఆమె పేర్కొన్నారు. 1948 సెప్టెంబర్ 17న నైజాం ప్రభుత్వం లొంగిపోయినప్పటికీ ఆ తర్వాత కూడా భారత యూనియన్ సైన్యాలు తెలంగాణ ప్రాంతంలో కొనసాగడంపై ప్రశ్నలు ఉన్నాయని తెలిపారు. కమ్యూనిస్టు ఉద్యమాన్ని అణిచివేయడమే ప్రధాన లక్ష్యంగా సైనిక చర్యలు సాగాయని ఆమె ఆరోపించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని అణిచివేసే క్రమంలో అనేక మంది పోరాట యోధులు, ప్రజలు హింసకు గురయ్యారని అనూష పేర్కొన్నారు. తెలంగాణ చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు అర్థం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నగర నాయకులు రూబీనా, అనిల్, కిరణ్, స్పందన, రాకేష్, నవీన్ కుమార్, లహరి, సావిద్య, దేవదానం, హారిక, విగ్నేష్, కార్తీక్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.




## పోలీసు ఉద్యోగార్థులకు స్ర్కీనింగ్ టెస్ట్

వరంగల్, 17 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)

పోలీసు ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఉచిత కోచింగ్ అందించేందుకు స్ర్కీనింగ్ టెస్ట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాలకు చెందిన ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగార్థులకు ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్ల సహకారంతో ఈ ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ ఉచిత కోచింగ్‌కు అభ్యర్థులను ఎంపిక చేసేందుకు సెప్టెంబర్ 20, 2026 ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు స్ర్కీనింగ్ టెస్ట్ నిర్వహించనున్నారు. పోలీసు ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు సూచించారు. స్ర్కీనింగ్ టెస్ట్‌లో పాల్గొనదలచిన అభ్యర్థులు ముందుగా తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి. ఇందు కోసం ఏర్పాటు చేసిన గూగుల్ ఫామ్‌లో అభ్యర్థులు తమ పూర్తి వివరాలను నమోదు చేయాలని తెలిపారు.

గూగుల్‌ఫామ్: "అభ్యర్థుల నమోదు ఫారం" (https://reference-url-citation.invalid/0)స్ర్కీనింగ్ టెస్ట్‌ను మొత్తం ఐదు కేంద్రాల్లో నిర్వహించనున్నారు. వరంగల్‌లో సీకేఎం కాలేజీ, దేశాయిపేట, హనుమకొండలో ఎస్‌వీఎస్ కాలేజీ, రామారం, జనగామలో సీజేఐటీ ఇంజనీరింగ్ కాలేజీ, యశ్వంతపూర్ క్రాస్ రోడ్, పరకాలలో గవర్నమెంట్ జూనియర్ కాలేజీ, నర్సంపేటలో బిట్స్ కాలేజీ, లక్నేపల్లి కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. పోలీసు శాఖలో ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతో ఉన్న నిరుద్యోగ యువత ఈ స్ర్కీనింగ్ టెస్ట్‌లో పాల్గొని ఉచిత కోచింగ్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

### యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ

## శతాబ్ది ఉత్సవాల లోగో ఆవిష్కరణ

కేయూ క్యాంపస్, 17 సెప్టెంబర్ (జై భీమ్ న్యూస్)



కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ శతాబ్ది ఉత్సవాల లోగోను వీసీ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ విషయాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఏడాది పొడవునా నిర్వహించనున్న వివిధ అకాడమిక్, పరిపాలనా, సాంస్కృతిక, విద్యా కార్యక్రమాల్లో ఈ లోగోను ఉపయోగించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయ స్వర్ణోత్సవ సంవత్సరంలో కళాశాల శతాబ్ది ఉత్సవాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. కళాశాలకు విశిష్టమైన పూర్వ విద్యార్థుల (అలుమ్ని) సమూహం ఉందని, వారి భాగస్వామ్యంతో శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో ఓఎస్డీ ఆచార్య బి. వెంకట్రామరెడ్డి, ఆచార్య బి. సురేష్ లాల్, డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఆచార్య వై. వెంకయ్య, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా బహుజన విద్యార్థి మూమెంట్ ఆవిర్భావం

**-విద్యార్థి సంక్షేమం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యం**

హైదరాబాద్, సెప్టెంబర్ 17 (జై భీమ్ న్యూస్)

ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా బహుజన విద్యార్థి మూమెంట్ సంఘం ఆవిర్భవించింది. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి, సబ్బండ వర్గాల విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్య కోసం కృషి చేయడమే ప్రధాన లక్ష్యంగా సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన ఫీజు రీయి ంబర్స్‌మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్‌లు సకాలంలో అందే లా కృషి చేయడంతో పాటు, నాణ్యమైన వసతులతో కూ డిన వసతి గృహాల ఏర్పాటు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సంఘం నిర్ణయించింది. అలాగే ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, ప్రైవేట్ యూనివర్సిటీలలో సా మాన్య, పేద విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పిస్తూ నాణ్యమైన విద్య అందేలా కృషి చేయనున్నట్లు వెల్లడించి ంది. అసమానతలు లేని సమాజ నిర్మాణం, అంటరా నితనం నిర్మూలన, మూఢనమ్మకాల నిర్మూలన, శాస్త్రీయ దృక్పథం పెంపొందించడం, ప్రతి ఒక్కరికీ సమాన గౌర వం, సమాన అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై విద్యార్థులు, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సంఘం పనిచేస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు. మహనీయుల ఆలోచనలు, మేధావుల జ్ఞానం, శాస్త్రీయ దృక్పథాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు విద్యార్థులు, బాధితులు, ప్రజల పక్షాన నిష్పాక్షికంగా నిలబడి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వంలో సంఘాన్ని ఏడుగురు ప్రతినిధులతో చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేయించి నట్లు పేర్కొన్నారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షు డిగా బాన్సువాడ వేదాంత్ మౌర్య, ఉపాధ్యక్షులుగా దుబ్బాక శివకళ్యాణి, ప్రధాన కార్యద ర్శిగా మద్దెల సందీప్, జాయిం ట్ సెక్రటరీగా మహమ్మద్ లతీఫ్, ట్రెజ రర్‌గా నేనావత్ ప్రవీణ్, కార్యవర్గ సభ్యులుగా దుర్గాప్రసాద్, నవీన్, లీగల్ అడ్వైజర్‌గా పానుగంటి ప్రవీణ్ వ్యవహరించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బహుజన విద్యార్థి మూమెంట్ వ్యవస్థాపక అధ్యక్షుడు బాన్సువాడ వేదాంత్ మౌర్య మాట్లాడుతూ రాగద్వేషాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఇతరుల సిద్ధాంతాలను గౌరవిస్తూ ప్రజా సమస్యలపై పనిచేయాలని సూచించారు. విద్యార్థులు, ప్రజల సమస్యల పరిష్కారా నికి నిష్పాక్షికంగా పనిచేయడమే తమ సంఘం ఉద్దేశమన్నారు. భవిష్య త్తులో భావసారూప్యత కలిగిన విద్యార్థి సంఘాలతో పాటు ప్రజల సంక్షేమాన్ని కోరే రాజకీయ పార్టీలు, నిబద్ధత కలిగిన ప్రజా నాయకులతో కలిసి పనిచేయడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపారు. సమసమాజ స్థాపన కోసం కృషి చేయడం, విద్యార్థులు ,ప్రజల్లో సామాజిక అవగాహన పెంపొందించడమే బహుజన విద్యార్థి మూమెంట్ ప్రధాన ధ్యేయమని వేదాంత్ మౌర్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు సందీప్, అంజన్ కుమార్, నవీన్, శ్రీశైలం, లోకేష్, రమేష్‌తో పాటు పలువురు స్కాలర్లు, పాల్గొన్నారు.

### పేదరికాన్ని అధిగమించి ఎంబీబీఎస్ సీటు సాధించిన


# దళిత ఆణిముత్యం అఖీరా

**- డాక్టర్ కావాలనే కలకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకి కాకూడదు.. రూ.2 లక్షల అత్యవసర సహాయం కోసం విజ్ఞప్తి**

వర్ధన్నపేట, 17 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)

పేదరికం ప్రతిభకు అడ్డంకి కాదని నిరూపిస్తూ వరంగల్ జిల్లా వర్ధన్నపేటకు చెందిన కొండేటి అఖీరా పట్టుదలతో చదువుకుని ఎంబీబీఎస్ సీటు సాధించింది. ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ తన లక్ష్యాన్ని వదులుకోకుండా, యూట్యూబ్‌లో అందుబాటులో ఉన్న విద్యా వీడియోలను ఉపయోగించుకుంటూ చదువును కొనసాగించిన అఖీరా నీట్ పరీక్షలో 389 మార్కులు సాధించి వైద్య విద్యలో ప్రవేశం పొందింది. ఎస్సీ కేటగిరీలో రెండో దశ తాత్కాలిక సీట్ల కేటాయింపులో పటాన్‌చెరు--మెదక్‌లోని మహేశ్వర మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు లభించింది. అఖీరా కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నప్పటికీ, ఆమె చదువు కోసం తల్లిదండ్రులు ఎంతో కష్టపడ్డారు. బిడ్డ ఎంబీబీఎస్ సీటు సాధించడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేసినప్పటికీ, ప్రస్తుతం కాలేజీ ఫీజు చెల్లించేందుకు అవసరమైన డబ్బు సమకూర్చడం వారికి పెద్ద సవాలుగా మారింది.

అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేసేందుకు ఈ నెల 19వ తేదీ సాయంత్రం 4 గంటలలోపు కాలేజీలో రిపోర్ట్ చేసి అవసం మైన ఫీజు చెల్లించాల్సి ఉండటంతో అత్యవసరంగా రూ.2 లక్షల ఆర్థిక సహాయం అవసరమని కుటుంబ సభ్యులు తెలిపారు. పేదరికం కారణంగా ప్రతిభావంతురాలైన ఒక విద్యార్థిని వైద్య విద్యకు దూరం కాకూడదనే ఉద్దేశంతో దాతలు, విద్యాభిమానులు, సామాజిక సేవా సంస్థలు, ప్రజలు తమకు సాధ్యమైనంత సహాయం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రూ.100, రూ.500, రూ.1,000 వంటి చిన్న మొత్తాలైనా అందిస్తే ఎంతో ఉపయోగ పడుతుందని, వందలాది మంది కలిసి చేయూతనిస్తే అఖీరా ఎంబీబీఎస్ చదువును కొనసాగించేందుకు అవస రమైన మొత్తాన్ని సమకూర్చవచ్చని పేర్కొన్నారు. ఒక్కరి సహాయం చిన్నదిగా కనిపించినా, అనేక మంది చేతులు కలిస్తే ఒక పేదింటి బిడ్డ డాక్టర్ కావాలనే కల సాకారం అవుతుందని తెలిపారు. అఖీరాకు సహాయం చేయదలచిన వారు ఫోన్‌పే లేదా గూగుల్‌పే ద్వారా 9866452123 నంబర్‌కు పంపవచ్చు. అలాగే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖాతా పేరు: కొండేటి అఖీరా, ఖాతా సంఖ్య నంబర్ 45558822987, ఐఎఫ్ఎస్సీ: ఎస్.బి.ఐ 002 0303, శాఖ: ఏసీబీ వర్ధన్నపేట, ఖాతా రకం: పొదుపు ఖాతాకు తమకు సాధ్యమైన సహాయాన్ని అందించాలని కోరారు. అఖీరా చదువుకు ఆర్థికంగా సహాయం చేయలేని వారు కనీసం ఈ విజ్ఞప్తిని తమ మిత్రులు, బంధువులు, దాతలు, విద్యాభిమానులు, స్వచ్ఛంద సంస్థలకు చేరేలా షేర్ చేయాలని కోరుతున్నారు. ఒక షేర్ కూడా అఖీరా భవిష్యత్తుకు అవసరమైన సహాయం అందేలా మార్గం చూపవచ్చని తెలిపారు. "ఆమెకు కావాల్సింది జాలి కాదు.. ఆమె భవిష్యత్తుకు మన అండ. డబ్బు లేక ఒక పేదింటి బిడ్డ చదువు ఆగిపోకూడదు. ఎంతో కష్టపడి ఎంబీబీఎస్ సీటు సాధించిన అఖీరా మధ్యలో చదువు ఆపాల్సిన పరిస్థితి రాకూడదు. మనమంతా కలిసి రూ.2 లక్షలు సమకూర్చి ఆమె డాక్టర్ కలను సాకారం చేద్దాం" అని జై భీమ్ టీవీ ఫౌండర్ అండ్ చైర్మన్, ప్రజాదరణ పార్టీ వ్యవస్థాపకులు డా. బరిగెల శివ పిలుపునిచ్చారు. పేదరికాన్ని అధిగమించి ప్రతిభతో వైద్య విద్యలోకి అడుగుపెడుతున్న అఖీరాకు సమాజం అండగా నిలిస్తే ఆమె భవిష్యత్తులో మంచి వైద్యురాలిగా ఎదిగి పేదలు, బలహీన వర్గాలకు సేవ చేసే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అఖీరా డాక్టర్ కావాలనే లక్ష్యానికి ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారకుండా ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.




### భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన

## వాతావరణాన్ని అందించడం మన బాధ్యత




**- కేయూ వీసీ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి**

కేయూ క్యాంపస్, 17 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)

భవిష్యత్ తరాలకు పచ్చని, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కాకతీయ విశ్వవిద్యాలయ వీసీ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి పిలుపునిచ్చారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో పచ్చదనం పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే ఉద్దేశంతో నిర్వహించిన మొక్కల నాటే కార్యక్రమానికి వీసీ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నల్లాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ సమష్టి బాధ్యత అన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి పచ్చని క్యాంపస్‌లను అభివృద్ధి చేయాలని సూచించారు. "ఒక మొక్కను నాటడం అంటే ఒక జీవాన్ని పెంచడమే. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి" అని పిలుపునిచ్చారు. సోషల్ సైన్స్ డీన్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు ప్రొఫెసర్ బి. సురేష్ లాల్ మాట్లాడుతూ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌ను పచ్చదనం, పరిశుభ్రతతో కూడిన పర్యావరణహిత క్యాంపస్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ ఎన్. రామనాథ్ కిషన్, ప్రొఫెసర్ రాజేందర్, డాక్టర్ చిర్ర రాజు, ప్రొఫెసర్ వెంకయ్య, ప్రొఫెసర్ ఈసం నారాయణ, డాక్టర్ బి.వి. గోపినాథ్, డాక్టర్ కోల శంకర్, డాక్టర్ పృథ్వీరాజ్‌తో పాటు అధ్యాపకులు, బోధన, బోధనేతర సిబ్బంది, బి.ఎడ్., ఎం.ఎడ్. విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటారు.

# అంతర్రాష్ట్ర సైబర్ మోసాల నెట్‌వర్క్

# ఛేదించిన వరంగల్ పోలీసులు

- 22 మంది అరెస్ట్.. 216 పాస్‌బుక్‌లు, 22 ఏటీఎం కార్డులు, 8 చెక్‌బుక్‌లు స్వాధీనం
- దేశవ్యాప్తంగా 185 సైబర్ నేర లింకులు.. ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఢిల్లీ, హర్యానాలో దర్యాప్తు
- రుణాల పేరుతో ప్రజలకు వల.. బ్యాంకు ఖాతాలు, సిమ్ కార్డులకు కమిషన్లు



**వరంగల్, 17 సెప్టెంబర్ (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

మ్యూల్ బ్యాంకు ఖాతాల ద్వారా దేశ వ్యాప్తంగా జరుగుతున్న సైబర్ మోసాలకు ఆర్థిక మార్గాలను సమకూర్చుతున్న అంతర్రాష్ట్ర నేర నెట్‌వర్క్‌ను వరంగల్ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో మొత్తం 22 మంది నిందితులను సెప్టెంబర్ 8న అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరుపరచగా న్యాయ రిమాండ్‌కు పంపించారు. నిందితుల నుంచి 216 బ్యాంకు పాస్‌బుక్‌లు, 22 ఏటీఎం/డెబిట్ కార్డులు, 8 చెక్‌బుక్‌లు, పలు సిమ్ కార్డులు, వివిధ బ్యాంకులకు చెందిన థర్డ్‌పార్టీ బ్యాంకింగ్ కిట్లు, రెండు కార్లు, రెండు ఎక్స్‌టర్నల్ హార్డ్ డిస్క్‌లు, మూడు పేమెంట్ బ్యాంకు క్యూఆర్ కోడ్ స్కానర్లు, పలు స్మార్ట్‌ఫోన్లు, నాలుగు ట్రాన్సాక్షన్ డైరీలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న బ్యాంకింగ్ వివరాల విశ్లేషణలో దేశవ్యాప్తంగా సుమారు 185 సైబర్ నేర కేసులు, లింకులతో సంబంధాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వరంగల్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నంబర్ 29/2026, ఆజం జాహీ మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నంబర్ 672/2026 కేసుల దర్యాప్తులో ఈ నెట్‌వర్క్ వెలుగులోకి వచ్చింది. భారతీయ న్యాయ సంహితలోని 316(2), 318(4), 319(2), 338, 336(3), 351 (2), 111 ఆర్/డబ్ల్యూ 3(5) సెక్షన్లతో పాటు ఐటీ చట్టం-2000లోని 66-సి, 66-డి సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. వరంగల్ డీసీసీబీ నుంచి అందిన సమాచారంతో ఖాతాదారులు ప్రకటించిన ఆదాయ వనరులతో పోలిస్తే అసాధారణంగా అధిక మొత్తంలో లావాదేవీలు జరుగుతున్న అనుమానాస్పద ఖాతాలపై పోలీసులు దృష్టి సారించగా, దర్యాప్తులో స్థానిక ఏజెంట్లు, మ్యూల్ ఖాతాదారులు, మధ్యవర్తులు, ఖాతాలను నిర్వహించే వ్యక్తులు, రవాణాదారులు, ఇతర రాష్ట్రాల్లోని హ్యాండ్లర్లతో కూడిన నెట్‌వర్క్ బయటపడింది. ప్రధానమంత్రి ముద్రా పథకం కింద రూ.50 వేల రుణం ఇప్పిస్తామని చెప్పి స్థానిక ఏజెంట్లు అమాయక ప్రజలను నమ్మించినట్లు పోలీసులు తెలిపారు.

వారి మాటలు నమ్మిన పలువురు డీసీసీబీ నక్కలగుట్ట శాఖ తో పాటు ఇతర బ్యాంకుల్లో ఖాతాలు తెరిచి, పాస్‌బుక్‌లు, ఏటీఎం కార్డులు, పాన్ వివరా లు, అనుసంధానిత సిమ్ కార్డులను ఒక్కో ఖాతాకు రూ.6 వేల నుంచి రూ.8 వేల వరకు కమిషన్‌కు అప్పగించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. సేకరించిన బ్యాంకింగ్ కిట్లను హనుమకొండ వడ్డేపల్లి రోడ్ ప్రాంతంలోని క్యాంటీన్లు, బుక్‌స్టాళ్ల వంటి వాణిజ్య సంస్థల్లో నిల్వ చేసి, అనంతరం ఉత్తరప్రదేశ్, ఢిల్లీ తదితర ప్రాంతాల్లోని అంతర్రాష్ట్ర హ్యాండ్లర్లకు పంపించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ నెట్‌వర్క్‌లో బ్యాంకు ఖాతాల ఏర్పాటుకు కొందరు ఏజెంట్లు, బ్రోకర్లు సహకరించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. బ్యాంకులో మార్కెటింగ్ ఏజెంట్‌గా పనిచేసిన రమేష్ నాయక్ కొంతమంది ఏజెంట్లను నియమించుకుని వారి ద్వారా సేవింగ్స్ ఖాతాలు తెరిపించి సైబర్ నేరగాళ్లకు అందించినట్లు పోలీసులు తెలిపారు. మరో బ్యాంకులో బ్రోకర్‌గా పనిచేసిన వెంకటేశ్వర్లు కమిషన్ తీసుకుని కరెంట్, సేవింగ్స్ ఖాతాలు తెరవడానికి అవసరమైన పత్రాలను సిద్ధం చేసి, బ్యాంకు సిబ్బంది సహకారంతో ఖాతాలు తెరిచినట్లు పోలీసులు పేర్కొన్నారు. అనంతరం ఆ ఖాతాలను ఇతర రాష్ట్రాల్లోని వ్యక్తులకు అందజేసి అధిక మొత్తంలో కమిషన్లు పొందినట్లు దర్యాప్తులో గుర్తించారు. ఈ కేసులో అరెస్టయిన వారిలో సమల కుశాల్, మాచర్ల అనుదీప్, కంకణాల సురేందర్ రెడ్డి, దాసరి వినేష్, కొమాకుల అజయ్, కరీమిల్ల వెంకటేశ్వర రావు, పన్నేరు పవన్ కుమార్, కదరి రాజనీ కాంత్, తోగరి పున్నం చందర్, మొలుగూరి సృజన్, మాదరపు సిద్ధార్థ, మొహమ్మద్ హాషీమ్, నునావత్ హుస్సేన్, పింగిలి చెన్నకేశవ రెడ్డి, దారపనేని శ్రీహరి, లావుడ్య రమేష్ నాయక్, మేదిధి సంతోష్, వంచనగిరి నాగరాజు అలియాస్ కుమారస్వామి, చిర్ర రాజేందర్, ఆసం రాజ్‌కుమార్, నరేంద్ర హైల్, సంకల్ప్ ఖైతాన్‌లిలి ఉన్నారు. వీరిలో విద్యార్థులు, రైతులు, డ్రైవర్లు, కార్మికులు, ప్రైవేట్ ఉద్యోగులు, లోన్ ఏజెంట్లు, వ్యాపారులు తదితరులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నెట్‌వర్క్ ఇతర రాష్ట్రాలకు విస్తరించినట్లు గుర్తించిన పోలీసులు ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఢిల్లీ, హర్యానా రాష్ట్రాలకు ప్రత్యేక బృందాలను పంపించారు. ఈ క్రమంలో ఒడిశాలో నరేంద్ర హైల్‌ను, ఛత్తీస్‌గఢ్‌లో సంకల్ప్ ఖైతాన్‌ను అదుపులోకి తీసుకున్నారు. సంకల్ప్ ఖైతాన్‌ను 36 గంటల ట్రాన్సిట్ వారెంట్‌పై వరంగల్‌కు తీసుకువచ్చి కోర్టులో హాజరుపరచగా న్యాయ రిమాండ్‌కు పంపించారు. ఇంకా ఖైతాన్ సుధాంశు, ఆమీర్ అలియాస్ జాన్, హేమరాజ్ బెహరా, మహేష్ టాండీ తదితరులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వారి కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. స్థానిక ఏజెంట్లు, మధ్యవర్తులకు బీఎన్ఎస్ఎస్ 35(3)/41-ఏ నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేయగా, దారపనేని శ్రీహరి, లావుడ్య రమేష్ నాయక్, మేదిధి సంతోష్, వంచనగిరి నాగరాజు, చిర్ర రాజేందర్, ఆసం రాజ్‌కుమార్ తదితరులు పోలీసుల ఎదుట హాజరై దర్యాప్తుకు సహకరించినట్లు పోలీసులు తెలిపారు. దర్యాప్తులో భాగంగా ఎస్‌బీఐ, ఒడిశా గ్రామ్య బ్యాంకు, ఉత్కల్ గ్రామీణ బ్యాంకు, డీసీసీబీ, బ్యాంక్ ఆఫ్ బరోడా తదితర బ్యాంకులకు చెందిన పలు బ్యాంకింగ్ కిట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మారుతి ఎర్టిగా (ఒడి -03-ఎఎ -2646), హ్యుండై వెర్నా (ఏపీ15-బిబి -6777) కార్లతో పాటు 128 జీబీ, 120 జీబీ సామర్థ్యం కలిగిన రెండు ఎక్స్‌టర్నల్ హార్డ్‌డిస్క్‌లు, మూడు పేమెంట్ బ్యాంకు క్యూఆర్ కోడ్ స్కానర్లు, ఐఫోన్ 17, ఐఫోన్ 15, ఒప్పో, వివో, శాంసంగ్ తదితర స్మార్ట్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నాలుగు ట్రాన్సాక్షన్ డైరీల్లో బ్యాంకు ఖాతాల వివరాలు, ఫోన్‌పే ద్వారా చెల్లించిన కమిషన్ల వివరాలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కొన్ని లావాదేవీల్లో హ్యాండ్లర్లు, ఏజెంట్ల మధ్య రూ.6.90 లక్షలకు మించిన లావాదేవీలకు సంబంధించిన ట్రయల్స్‌ను కూడా గుర్తించినట్లు వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న బ్యాంకింగ్ పత్రాలు, ఖాతాల వివరాలను విశ్లేషించగా దేశవ్యాప్తంగా సుమారు 185 సైబర్ నేర కేసులు, లింకులు గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. వీటిలో ఆన్‌లైన్ పెట్టుబడులు, ట్రేడింగ్, స్టాక్ మార్కెట్, వ్యాపార మోసాలకు సంబంధించిన కేసులు ఉన్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ సీసీపీఎస్ పరిధిలోని ఓ కేసులో రూ.51.50 లక్షలు, ఆదిలాబాద్ జిల్లా నీరడిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో రూ.11.55 లక్షలు, సైబరాబాద్ సీసీపీఎస్ పరిధిలో మరో కేసులో రూ.3 లక్షల నష్టం జరిగినట్లు దర్యాప్తులో గుర్తించారు. ఈ కేసు దర్యాప్తులో సీసీపీఎస్ వరంగల్, టాస్క్ ఫోర్స్, క్యాట్ పార్టీ, మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేశారు. సీసీపీఎస్ వరంగల్ నుంచి ఏసీపీ ఎం. వెంకటరమణ, ఇన్‌స్పెక్టర్లు కె.అశోక్ కుమార్, కె.నరేష్, ఎస్‌ఐలు బి.శివ కుమార్, వి.చరణ్ కుమార్, అలాగే పి. శ్రీనివాస్, కె. అనిత, బి.శివకృష్ణ, బి. భరత్, బి. కిషోర్, ఈ. రాజు, బి. రమ్యశ్రీ, జె. ప్రవీణ్, జి. కిషోర్‌రుషి తదితరులు పాల్గొ న్నారు. టాస్క్‌ఫోర్స్ నుంచి ఏసీపీ ఏ. మధుసూదన్, ఇన్‌స్పెక్టర్లు జి. సుబ్బారెడ్డి, వి. క్రాంతికుమార్, బండారి రాజు, ఆర్ఎస్ఐ ఓ. భాను ప్రకాష్, ఆర్. కిరణ్, ఎం. అంజయ్య, ఎండీ. ఘౌస్ పాషా తదితరులు దర్యాప్తులో భాగస్వాములయ్యారు. క్యాట్ పార్టీ నుంచి ఏఆర్ఎస్ఐ చె. రవీంద్ర ప్రసాద్, ఇతర విభాగాల నుంచి ఇన్‌స్పెక్టర్ విశ్వేశ్వర్, ఇన్‌స్పెక్టర్ పి. దేవేందర్, ఎస్ఐ కె. కుమార్, పీసీ ఎండీ. మక్బూల్, మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ నుంచి ఇన్‌స్పెక్టర్ కె. స్వామి, ఎస్ఐ జె. శ్రావణ్ కుమార్, పీసీలు వజీద్ పాషా, ఎం. ప్రవీణ్ రెడ్డి దర్యాప్తులో సహకరించారు. కమిషన్ లేదా రుణం ఇప్పిస్తామని చెప్పి ఎవరైనా బ్యాంకు ఖాతా, పాస్‌బుక్, ఏటీఎం కార్డు, చెక్‌బుక్, సిమ్ కార్డు లేదా ఇతర బ్యాంకింగ్ వివరాలు అడిగితే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ సూచించారు. తమ బ్యాంకు ఖాతాలు, సిమ్ కార్డులను ఇతరులకు అప్పగించి అవి సైబర్ నేరాలకు ఉపయోగించబడే పరిస్థితి తెచ్చుకోవద్దని హెచ్చరించారు. అనుమానాస్పద పెట్టుబడి, రుణం, కమిషన్ ఆఫర్లపై వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబర్ మోసానికి గురైన వారు ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు. పరారీలో ఉన్న నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలింపు కొనసాగిస్తుండగా, మ్యూల్ ఖాతాల నుంచి సైబర్ నేరగాళ్ల వరకు సాగిన ఆర్థిక లావాదేవీలపై దర్యాప్తు కొనసాగుతోంది.

## కేయూలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

**కేయూ క్యాంపస్, 17 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని కాకతీయ విశ్వవిద్యాలయంలో గురువారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో వైస్‌ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ ఆచార్య బి. వెంకట్రామరెడ్డి, పాలక మండలి సభ్యులు ఆచార్య బి. సురేష్ లాల్, డాక్టర్ ఎం. సుదర్శన్, డాక్టర్ చిర్రా రాజు పాల్గొన్నారు. అలాగే క్యాంపస్ కళాశాలల ప్రిన్సిపాళ్లు ఆచార్య టి. మనోహర్, ఆచార్య ఎస్. నరసింహాచారి, డాక్టర్ నల్లాని శ్రీనివాస్‌తో పాటు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లైసెన్స్‌డ్ సర్వేయర్లకు సర్వే కిట్ల పంపిణీ

**వరంగల్, సెప్టెంబర్ 17 (జై భీమ్ న్యూస్)**

ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా హనుమకొండ ఐడీఓసీలో వరంగల్ జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖ ఆధ్వర్యంలో లైసెన్స్‌డ్ సర్వేయర్లకు సర్వే కిట్లను పంపిణీ చేశారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లైసెన్స్‌డ్ సర్వేయర్లకు కిట్లను అందజేశారు. భూముల రీ-సర్వే ప్రక్రియను మరింత వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన పరికరాలతో కూడిన ఈ కిట్లను అందజేశారు. ఆధునిక పరికరాలను వినియోగిస్తూ భూముల కొలతలు, సర్వే పనులను ఖచ్చితత్వంతో చేపట్టాలని అధికారులు సూచించారు. రీ-సర్వే ప్రక్రియలో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ రైతులు, భూయజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూముల సర్వేకు సంబంధించిన వివరాలు పారదర్శకంగా నమోదు చేయడంతో పాటు, భూ రికార్డుల నిర్వహణలో ఖచ్చితత్వానికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులు పేర్కొన్నారు. రీ-సర్వే ద్వారా భూ హక్కులకు సంబంధించిన వివరాలు మరింత స్పష్టంగా అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎల్. కిషోర్ కుమార్, ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి శ్రీనివాసులు, లైసెన్స్‌డ్ సర్వేయర్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్క కాదు.. భవిష్యత్తును నాటుతున్నాం!



- నాటిన మొక్కలను సంరక్షిస్తూ పచ్చని క్యాంపస్ నిర్మించాలి: వీసీ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి

**వరంగల్, సెప్టెంబర్ 17 (జై భీమ్ న్యూస్)**

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి వృక్షాలుగా పెంచినప్పుడే పచ్చదనం లక్ష్యం నెరవేరుతుందని కేయూ వీసీ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి అన్నారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ, మొక్కలు నాటడం కేవలం ఒక కార్యక్రమం కాదని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించే బాధ్యతగా భావించాలని సూచించారు. పచ్చదనం పెంచడం మాత్రమే లక్ష్యం కాదని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించి పెద్ద చెట్టుగా తీర్చిదిద్దడమే అసలు ఉద్దేశమని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు ఒకరోజుకే పరిమితం కాకుండా నిరంతరం కొనసాగాలని ఆయన అన్నారు. నాటిన మొక్కలను ఒక కుటుంబ సభ్యుడిలా భావించి వాటికి క్రమం తప్పకుండా నీరు పోసి, సంరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఒక మొక్కకు నీరు పోయడం ద్వారా ఒక జీవికి ఊపిరి అందించినట్లేనని, ఒక చెట్టును కాపాడటం ద్వారా ఒక తరాన్ని కాపాడినట్లేనని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు నాటిన మొక్కలను సంరక్షిస్తూ కళాశాల ప్రాంగణాన్ని పచ్చని క్యాంపస్‌గా తీర్చిదిద్దడంలో తమ వంతు పాత్ర పోషిస్తామని ప్రతిజ్ఞ చేశారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన పెంచడంతో పాటు, మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నిర్ణయించారు. మొక్కలు నాటుదాం.. వృక్షాలుగా పెంచుదాం.. పచ్చని భూమిని భవిష్యత్ తరాలకు అందిద్దాం అనే సందేశంతో కార్యక్రమం కొనసాగింది. మొక్క నాటిన చేతులే భవిష్యత్తును కాపాడే చేతులని నిర్వాహకులు పేర్కొన్నారు.

## ఔషధాల సురక్షిత వినియోగం, దుష్ప్రభావాల నివేదికపై అవగాహన



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 17 (జై భీమ్ న్యూస్)**

ఔషధాల సురక్షిత వినియోగం, మందుల వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలను గుర్తించడం, వాటిని సకాలంలో నివేదించడం ద్వారా రోగుల భద్రతను మరింత మెరుగుపరచవచ్చని ప్రభుత్వ వైద్య కళాశాల, రాజమహేంద్రవరం ఫార్మకాలజీ విభాగం పేర్కొంది. 6వ నేషనల్ ఫార్మాకోవిజిలెన్స్ వీక్ కార్యక్రమాలను సెప్టెంబర్ 17 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన బ్యానర్‌ను ప్రభుత్వ వైద్య కళాశాల అదనపు డీఎంఈ/ప్రిన్సిపాల్ డా. ఎం.ఎస్. రాజు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మాకోవిజిలెన్స్ ప్రాధాన్యత, లక్ష్యాలు, వైద్య సేవల్లో దాని పాత్రపై సీనియర్ రెసిడెంట్లు, ఇంటర్న్లు, ఫ్యాకల్టీ సభ్యులకు విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఔషధాల వినియోగంలో రోగి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వా లని, మందుల వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలను సకాలంలో గుర్తించి సంబంధిత వ్యవస్థలకు నివేదించడం ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించవచ్చని తెలిపారు. వారం రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాల ద్వారా వైద్యులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు తమ పాత్రలు, బాధ్యతలను తెలుసుకునేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు డా. ఎం.ఎస్. రాజు వివరించారు. మందుల వినియోగ సమయంలో ఎదురయ్యే ప్రతికూల ప్రభావాలను నిర్లక్ష్యం చేయకుండా వాటిని గుర్తించి, సరైన విధానంలో నివేదించడం ద్వారా ఔషధాల సురక్షిత వినియోగాన్ని ప్రోత్సహించవచ్చన్నారు. వైస్ ప్రిన్సిపాల్, ఫార్మకాలజీ విభాగం ప్రొఫెసర్, విభాగాధిపతి డా. కే.వి. శివ ప్రసాద్ మాట్లాడుతూ నేషనల్ ఫార్మాకోవిజిలెన్స్ వీక్ సందర్భంగా చేపట్టనున్న కార్యక్రమాల వివరాలను వెల్లడిం చారు. వైద్య కళాశాల ఫ్యాకల్టీ సభ్యులకు ఫార్మాకోవి జిలెన్స్‌పై సెన్సిటైజేషన్ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు వైద్య విద్యార్థులకు పోస్టర్, క్విజ్ పోటీలు నిర్వ హించనున్నట్లు తెలిపారు. ఔషధాల వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలను గుర్తించడం, వాటిని సంబంధిత వ్యవస్థలకు నివేదించడం, వైద్య సేవల్లో మందుల సురక్షిత వినియోగాన్ని ప్రోత్సహించడం వంటి అంశాలపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యమని ఆయన తెలిపారు. వైద్య సిబ్బందిలో ఫార్మాకోవిజిలెన్స్‌పై అవగాహన పెరగడం ద్వారా రోగులకు మరింత సురక్షితమైన వైద్య సేవలు అందించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి, రాజమహేంద్రవరం అదనపు డీఎంఈ/సూపరింటెండెంట్ ఇన్‌చార్జి డా. పి. సోఫియా, వివిధ విభాగాలకు చెందిన అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, ఫార్మకాలజీ విభాగం అధ్యాపకులు డా. ఉదయ్, డా. ఉమ, డా. విష్ణు తదితరులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు. ఫార్మాకోవిజిలెన్స్ అనేది రోగి భద్రతకు కీలకమైన బాధ్యత అని నిర్వాహకులు తెలిపారు. ఔషధాల వినియోగంలో అప్రమత్తత, ప్రతికూల ఔషధ ప్రభావాలను సకాలంలో గుర్తించడం, వాటిపై నివేదికలు సమర్పించడం, వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయడం ద్వారా రోగులకు సురక్షితమైన వైద్య సేవలు అందించవచ్చని పేర్కొన్నారు.

## భద్రకాళీ అమ్మవారి హుండీ ఆదాయం రూ.72.30 లక్షలు

**వరంగల్, సెప్టెంబర్ 17 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ మహానగరంలోని చరిత్ర ప్రసిద్ధి చెందిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో హుండీలను విప్పి లెక్కింపు నిర్వహించగా రూ.72,30,387 ఆదాయం సమకూరింది. హుండీ ద్వారా వచ్చిన మొత్తాన్ని హనుమకొండ కెనరా బ్యాంకు శాఖలో జమ చేసినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి రామల సునీత తెలిపారు. హుండీ లెక్కింపులో 628 అమెరికన్ డాలర్లు, 5 కెనడా డాలర్లు, 110 యూఏఈ దిర్హమ్స్, 10 బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ పౌండ్లు, 60 బ్యాంక్ ఆఫ్ అరేబియా మానిటరీ అథారిటీ కరెన్సీ, 10 యూరోలు లభించినట్లు అధికారులు వెల్లడించారు. హుండీలో లభించిన మిశ్రమ బంగారం, వెండిని తిరిగి హుండీలో వేయడం జరిగింది.

హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ జిల్లా పరిశీలకులు ఎన్. కవిత, దేవస్థానం ఈఓ, ఏసీ రామల సునీత, ప్రధానార్చకులు భద్రకాళీ శేషు, శ్రీ లక్ష్మి శ్రీనివాస్ సేవా ట్రస్ట్ అధ్యక్షుడు జి. కృష్ణారెడ్డి, లక్ష్మి వెంకటేశ్వర సేవా సమితి అధ్యక్షుడు జి. నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది సభ్యులతో పాటు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు. ఇదిలా ఉం డగా, తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డు చైర్‌పర్సన్ గద్వాల విజయలక్ష్మి గురువారం ఉదయం శ్రీ భద్రకాళీ అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన విజయలక్ష్మికి దేవస్థానం ఈఓ, ప్రధా నార్చకులు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు.




## పీఎం కిసాన్ యోజనలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రూ.లక్ష మోసం

- విజయవాడలో సైబర్ నేరస్తుడి అరెస్ట్
- మొబైల్ ఫోన్ స్వాధీనం

**పర్వతగిరి, సెప్టెంబర్ 17 (జై భీమ్ న్యూస్)**

పీఎం కిసాన్ యోజనలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి ఓ వ్యక్తి నుంచి రూ.లక్ష తీసుకుని మోసానికి పాల్పడిన కేసులో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యక్తిని పర్వతగిరి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పర్వతగిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడకు చెందిన మాచర్ల ఆనంద్ సాగర్, తండ్రి రామయ్య, పర్వతగిరి మం డలం మొండ్రాయి గ్రామానికి చెందిన కన్నెబోయిన రాజుకు పీఎం కిసాన్ యోజనలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించాడు. ఈ క్రమంలో ఉద్యోగం కోసం రాజు నుంచి రూ.లక్ష నగదును తీసుకున్నాడు. అయితే డబ్బులు తీసుకున్న అనంతరం ఉద్యో గం ఇప్పించకపోవడంతో పాటు తీసుకున్న నగదును తిరిగి చెల్లించకుండా ఆనంద్ సాగర్ కాలయాపన చేసినట్లు పోలీసులు తెలిపారు. దీంతో తాను మోసపోయినట్లు గుర్తించిన రా జు పర్వతగిరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా నిందితుడి ఆచూకీని గుర్తించిన పోలీసు లు విజయవాడలో అతను పనిచేస్తున్న కార్యాలయం వద్ద అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద ఉన్న మొబైల్ ఫోన్‌ను పోలీ సులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని కోర్టు లో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ సంతోష్ తెలి పారు. ప్రభుత్వ పథకాల పేరుతో ఉద్యోగాలు ఇప్పిస్తామని, ప్రయోజనాలు కల్పిస్తామని చెప్పే వ్యక్తులను ప్రజలు నమ్మి డబ్బులు ఇవ్వవద్దని, ఇలాంటి మోసాలకు గురైతే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
శుక్రవారం 18- 09- 2026
www.jaibheemtv.com


# పోచమ్మకుంట స్మశానవాటిక స్థలం కబ్జా యత్నంపై చర్యలు తీసుకోవాలి

**- హనుమకొండ ఎస్సై సతీష్‌కు**
**లస్కర్ సింగారం మాదిగ కులస్తుల వినతి**

**హన్మకొండ, సెప్టెంబర్ 17 (జై భీమ్ న్యూస్)**

లస్కర్ సింగారం ప్రాంతంలోని పోచమ్మకుంట స్మశానవాటిక స్థలాన్ని అక్రమంగా కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని, స్మశానవాటిక స్థలానికి రక్షణ కల్పించాలని కోరుతూ లస్కర్ సింగారం ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు గురువారం హనుమకొండ ఎస్సై సతీష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లస్కర్ సింగారం రెవెన్యూ గ్రామంగా ఏర్పడినప్పటి నుంచి, సుమారు 1954 సంవత్సరం నుంచి తమ తాత ముత్తాతల కాలం నుంచే మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారు మృతిచెందిన సందర్భాల్లో పోచమ్మకుంట స్మశానవాటికలోనే దహన సంస్కారాలు నిర్వహిస్తూ, సమాధులు నిర్మించుకుంటూ వస్తున్నారని తెలిపారు. దశాబ్దాలుగా తమ సామాజిక వర్గానికి చెందిన స్మశానవాటికగా ఈ స్థలాన్ని వినియోగిస్తున్నామని పేర్కొన్నారు. అయితే సెప్టెంబర్ 13న తీగల ప్రదీప్ గౌడ్‌తో పాటు మరికొందరు వ్యక్తులు స్మశానవాటికలోకి అక్రమంగా ప్రవేశించి జేసీబీ, డోజర్ల సహాయంతో చెట్లను తొలగించి, భూమిని చదును చేసి సిమెంట్ కనీలు పాతినట్లు వారు ఆరోపించారు. విషయం తెలుసుకున్న తాము అక్కడికి వెళ్లి పరిశీలించగా స్మశానవాటిక స్థలంలో భూమిని చదును చేసి, కనీలు ఏర్పాటు చేసినట్లు గుర్తించామని తెలిపారు. గతంలో కూడా ఇదే విధంగా స్మశానవాటిక స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నాలు జరిగాయని వారు వివరించారు. 2020--21 సంవత్సరంలో తీగల ప్రదీప్ గౌడ్ మరికొందరితో కలిసి ఫ్రీకాస్ట్ వాల్స్ ఏర్పాటు చేసి, స్థలంలో మొరం పోసినట్లు తెలిపారు. అప్పట్లో కులస్తులంతా కలిసి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు ఫిర్యాదు చేయగా, అధికారులు, సిబ్బంది అక్కడికి చేరుకుని అక్రమంగా ఏర్పాటు చేసిన ఫ్రీకాస్ట్ వాల్స్‌ను తొలగించినట్లు పేర్కొన్నారు. అప్పటి మేయర్ గుండ ప్రకాష్ రావు, కమిషనర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో తమ స్మశానవాటిక అభివృద్ధి పనుల కోసం రూ. 50 లక్షలు మంజూరు చేసినట్లు వారు తెలిపారు. అయితే అప్పటి పాలకవర్గం పదవీ కాలం ముగియడంతో అభివృద్ధి పనులు ప్రారంభించలేకపోయామని చెప్పారు.

అనంతరం సమస్య పరిష్కారమైందని భావించిన ప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ కులస్తుల దహన సంస్కారా లు, సమాధుల నిర్మాణాలు కొనసాగుతున్నా యని తెలిపారు. ప్రస్తుతం గతంలో స్మశాన వాటిక స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నిం చిన వారే తిరిగి మరోసారి కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపించారు. స్మశానవాటిక స్థలాన్ని రక్షించడంతో పాటు, అక్రమంగా ప్రవేశించి నిర్మాణ పనులు చేపట్టిన వారిపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్సై సతీష్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మేకల బాబురావు, 53వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్ర మహేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టెడ అనిల్ కుమార్, కిన్నెర సుధాకర్, ఎర్ర బాబు, బరుపట్ల మహేష్, అలువాల ఎల్లేష్, అల్వాల ఉమేందర్, పుల్ల చిన్న, బొక్క రవీందర్, సిలువేరు బిక్షపతి, చెరుకూరి శ్యామ్, మాట్ల మురళి, ఎర్ర చందు, ఎర్ర అరుణ్, దామెర అరుణ్, ఎర్ర సాల్మన్‌తో పాటు లస్కర్ సింగారం కాలనీ పెద్దలు, యువకులు, మాదిగ సామాజిక వర్గానికి చెందిన పలువురు పాల్గొని వినతిపత్రం సమర్పించారు.






# తీవ్రమైన న్యుమోనియాతో ప్రాణాపాయ శ్వాస వైఫల్యం

**- యశోదా వైద్యుల విజయవంతమైన చికిత్స**

**హన్మకొండ, సెప్టెంబర్ 17 (జై భీమ్ న్యూస్)**

తీవ్రమైన న్యుమోనియాతో రెండు ఊపిరితిత్తులు తీవ్రంగా దెబ్బతిని, ప్రాణాపాయ స్థాయిలో శ్వాస వైఫల్యానికి గురైన మధ్య వయస్సు మహిళకు మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు విజయవంతంగా చికిత్స అందించారు. ఈ విషయాన్ని కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ ఊపిరితిత్తుల వైద్య నిపుణుడు డాక్టర్ ప్రణయ్ సాయి చంద్రగిరి తెలిపారు. గురువారం హనుమకొండ నగరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కొన్ని రోజులుగా జ్వరం కొనసాగుతూ, దానికి తోడు ఆయాసం క్రమంగా పెరుగుతున్నప్పుడు దానిని సాధారణ ఇన్ఫెక్షన్‌గా భావించి నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. తీవ్రమైన న్యుమోనియా రెండు ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తే రక్తంలోకి ఆక్సిజన్ చేరే ప్రక్రియ తీవ్రంగా దెబ్బతిని ప్రాణాపాయమైన తీవ్రమైన శ్వాసకోశ ఇబ్బందికి దారితీసే అవకాశం ఉందన్నారు. వారం రోజులుగా విడతలవారీగా జ్వరం, తలనొప్పితో బాధపడుతున్న మహిళకు రెండు రోజులుగా తీవ్రమైన ఆయాసం, ఒక రోజు నుంచి నడుము పక్కభాగంలో నొప్పి రావడంతో ఆసుపత్రికి తీసుకువచ్చినట్లు తెలిపారు. వైద్య పరీక్షల్లో ఆమెకు రెండు ఊపిరితిత్తుల్లో తీవ్రమైన న్యుమోనియా ఉన్నట్లు గుర్తించినట్లు చెప్పారు. రక్తంలో ఆక్సిజన్ చేరే సామర్థ్యాన్ని సూచించే నిష్పత్తి 115కు పడిపోవడంతో ఆమె తీవ్రమైన మొదటి రకం శ్వాస వైఫల్యంతో బాధపడుతున్నట్లు వైద్యులు నిర్ధారించినట్లు వివరించారు. రోగి పరిస్థితి అత్యంత క్లిష్టంగా ఉండటంతో వైద్య బృందం నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన శ్వాస సహాయాన్ని అందించడంతో పాటు తగిన వైద్య చికిత్సను ప్రారంభించినట్లు డాక్టర్ ప్రణయ్ సాయి చంద్రగిరి తెలిపారు. సమయానికి వ్యాధిని గుర్తించి, సరైన వైద్య విధానంతో చికిత్స అందించడంతో రోగి పరిస్థితిని మెరుగుపరచగలిగామని చెప్పారు. జ్వరం, తలనొప్పి, దగ్గు, ఆయాసం వంటి లక్షణాలు కొన్ని రోజులుగా కొనసాగుతున్నా లేదా ఆయాసం తీవ్రతరం అవుతున్నా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని డాక్టర్ ప్రణయ్ సాయి చంద్రగిరి సూచించారు. ముఖ్యంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పెరిగినప్పుడు ఆలస్యం చేయకుండా ఆసుపత్రికి తరలించడం ద్వారా ప్రాణాపాయ పరిస్థితులను నివారించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో వినయ్ కుమార్, మార్కెటింగ్ మేనేజర్ వాసు కిరణ్ రెడ్డి, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ప్రశాంత్, గంగయ్య పాల్గొన్నారు.స

# ఎస్ఐలుగా పదోన్నతులు పొందిన అధికారులకు సీపీ కీలక సూచనలు

**వరంగల్, 17 సెప్టెంబర్ 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**



పోలీస్ శాఖలో ఎస్ఐలుగా పదోన్నతులు పొందిన అధికా రులు వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన పీ. సదానందం, డీ. మోహన్ రావు, బీ. రమేష్, ఎం. రవీం దర్ రెడ్డి, పీ. పాపయ్యలను సీపీ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. పదోన్నతితో పెరిగిన బాధ్యతలకు అనుగుణంగా అధికారులు విధి నిర్వహణలో మరింత నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేయాలని సీపీ ఎన్. శ్వేత సూచించారు. పోలీస్ శాఖపై ప్రజల్లో మరింత నమ్మకం పెంపొందించేలా విధులు నిర్వహిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, శాంతి భద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సీపీ సూచించారు. పదోన్నతి పొందిన అధికారులు తమ కొత్త బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు.

# ప్రభుత్వ ఐటీఐల్లో నైపుణ్యాభివృద్ధికి పీఎం-సేతు

**- పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించాలి**
**- ఐటీఐ విద్యార్థులు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి**
**- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

**హన్మకొండ, 17 సెప్టెంబర్ 2026(జై భీమ్ న్యూస్)**



ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థల్లో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను మరింత బలోపేతం చేసి, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకునేలా అవసరమైన చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణా కార్యక్రమాలను రూపొందించడం ద్వారా విద్యార్థులు, యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేయాలని సూచించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ప్రధానమంత్రి నైపుణ్య మరియు ఉపాధి పరివర్తన ద్వారా ఆధునికీకరించిన పారిశ్రామిక శిక్షణ సంస్థల పథకం (పీఎం-సేతు), ఐటీఐల్లో నైపు ణ్యాభివృద్ధి బలోపేతం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఐటీఐల్లో మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు శిక్షణా ప్రమాణాలను పెంచడం, పరిశ్రమలకు అనుగుణంగా విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించడం వంటి అంశాలపై అధికారులతో కలెక్టర్ విస్తృతంగా చర్చించారు. పీఎం-సేతు పథకం కింద ఐటీఐలను పరిశ్రమల భాగస్వామ్యంతో అభివృద్ధి చేసేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలు, ఐటీఐల పరిధిలోకి వచ్చే అంశాలు, పరిశ్రమ భాగస్వాముల ఎంపిక, రాబోయే ఐదేళ్ల అభివృద్ధికి రూపొందించాల్సిన వ్యూహాత్మక పెట్టుబడి ప్రణాళిక తదితర అంశాలపై కలెక్టర్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఐటీఐల్లో ప్రస్తుతం అందిస్తున్న శిక్షణ, అందుబాటులో ఉన్న వసతులు, అవసరమైన మౌలిక సదుపాయాలు, పరిశ్రమలతో అనుసంధానం వంటి అంశాలపై సమీక్షించారు. జిల్లాలోని ప్రభుత్వ ఐటీఐల్లో విద్యార్థులకు అందుతున్న నైపుణ్య శిక్షణను మరింత మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు, ఐటీఐ ప్రిన్సిపాళ్లతో కలెక్టర్ చర్చించారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానం, పరిశ్రమల అవసరాలను దృష్టిలో ఉంచుకుని శిక్షణా విధానాలను ఎప్పటికప్పుడు మెరుగుపరచాలని సూచించారు. నైపుణ్య శిక్షణ పొందిన యువతకు పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు లభించేలా సంబంధిత సంస్థలతో సమన్వయం పెంచాలని తెలిపారు. జిల్లా నైపుణ్య కమిటీలను మరింత బలోపేతం చేసి, వివిధ శాఖల సమన్వయంతో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను సమర్థ వంతంగా అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఐటీఐల అభివృద్ధి, విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ, పరిశ్రమలతో అనుసంధానం వంటి అంశాలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులను ఆదేశిం చారు. పీఎం-సేతు పథకం ద్వారా అందుబాటులోకి వచ్చే అవకాశాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుని ఐటీఐ ల్లో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు మెరుగైన భవిష్యత్ అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత సంబంధిత అధి కారులపై ఉందన్నారు. ఈ సమావేశంలో ప్రాంతీయ ఉప సంచాలకుడు రాజా, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, వరంగల్ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ప్రిన్సిపల్ ఎం. చందర్, హనుమకొండ ఐటీఐ ప్రిన్సిపల్ ఇ. సురేందర్, కాజీపేట ఐటీఐ ప్రిన్సిపల్ పి. వేణు, కర్మాగారాలు, బాయిలర్లు, ఉపాధి శాఖలకు చెందిన అధికారులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బృందం పర్యటన

**ఉమ్మడి వరంగల్ జిల్లాలో చారిత్రక, పర్యాటక ప్రదేశాల పరిశీలన**

**హన్మకొండ, 17 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**



ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బృందం ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించింది. హనుమకొండ, వరంగల్, ములుగు జిల్లాల్లోని ప్రముఖ చారిత్రక, సాంస్కృతిక, పర్యాటక ప్రాంతాలను సందర్శించిన ప్రతినిధులు ఆయా ప్రాంతాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పర్యటనలో భాగంగా హనుమకొండలోని శ్రీ భద్రకాళి ఆలయం, వేయి స్తంభాల దేవాలయం, వరంగల్ కోట తదితర చారిత్రక ప్రదేశాలను ప్రతినిధులు సందర్శించారు. అక్కడి చారిత్రక ప్రాధాన్యత, పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను తెలుసుకున్నారు. అలాగే కొత్తవాడ ధరిస్, కార్పెట్లు, భద్రకాళి బండ్ అభివృద్ధి పనులను పరిశీలించి, పర్యాటకులకు కల్పిస్తున్న మౌలిక వసతులు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హెరిటేజ్ మ్యూజియంను సందర్శించిన ప్రతినిధులు అక్కడి చారిత్రక, సాంస్కృతిక విశేషాలను పరిశీలించారు. మ్యూజికల్ నైట్స్ కార్యక్రమాన్ని కూడా వీక్షించారు. ములుగు జిల్లాలోని ప్రపంచ ప్రఖ్యాత రామప్ప దేవాలయాన్ని సందర్శించిన ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు ఆలయ నిర్మాణ విశిష్టత, చారిత్రక ప్రాధాన్యతను పరిశీలించారు. అనంతరం మేడారంలోని సమ్మక్క--సారలమ్మ ఆలయ ప్రాంతాన్ని సందర్శించి అక్కడి చారిత్రక, సాంస్కృతిక, ఆదివాసీ సంప్రదాయాల గురించి తెలుసుకున్నారు. లక్నవరం సరస్సులో విహరించి అక్కడి ప్రకృతి అందాలు, పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను పరిశీలించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చారిత్రక వారసత్వ సంపద, సాంస్కృతిక ప్రదేశాలు, ప్రకృతి పర్యాటక ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, సందర్శకులకు మెరుగైన సౌకర్యాల కల్పన, వారసత్వ కట్టడాల పరిరక్షణ తదితర అంశాలను ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బృందం పరిశీలించినట్లు అధికారులు తెలిపారు. ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బృందంలో పూనమ్ అహ్లువాలియా ఖానిజో, అపూర్వ శెన్వి, నేహా ప్రవాష్ కుమార్ మిశ్రా, వెంకటరావు బయానా, వెరోనిక్ మోరిన్ ఫ్లోయిసాక్ ఉన్నారు. వెరోనిక్ మోరిన్ ఫ్లోయిసాక్ వర్చువల్‌గా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పర్యటనలో కుడా సీపీఓ అజిత్ రెడ్డి, పర్యాటక శాఖ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి ప్రపంచ బ్యాంకు సహకారం

**- అభివృద్ధి ప్రాజెక్టులపై ప్రపంచ బ్యాంకు ప్రతినిధులతో విస్తృత చర్చలు**

**హన్మకొండ, సెప్టెంబర్ 17 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహకారంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులపై గురువారం హనుమకొండలోని కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) కార్యాలయంలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బృందంతో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు విస్తృతంగా సమావేశమయ్యారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా ఛైర్‌పర్సన్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తేజావత్ వెంకన్న తదితరులు ప్రపంచ బ్యాంకు ప్రతినిధులతో నగరాభివృద్ధిపై చర్చించారు. ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు పూనం అహ్లువాలియా ఖనిజో, అపూర్వ సెన్వి, నేహా ప్రవాస్ కుమార్ మిశ్రా, వెంకటరావు భయానా సమావేశంలో పాల్గొని వరంగల్ నగరానికి ప్రతిపాదించిన అభివృద్ధి ప్రాజెక్టుల వివరాలను పరిశీలించారు. అనంతరం నగరంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టనున్న ప్రాంతాల్లో ప్రపంచ బ్యాంకు బృందం పర్యటించింది. ఈ సందర్భంగా అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రతిపాదిత ప్రాజెక్టులు, వాటి అవసరం, ప్రస్తుత పరిస్థితి, డీపీఆర్‌ల పురోగతి తదితర అంశాలను ప్రపంచ బ్యాంకు ప్రతినిధులకు వివరించారు. తెలంగాణ రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 300 మిలియన్ అమెరికన్ డాలర్ల రుణ ప్రతిపాదనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రపంచ బ్యాంకుకు ప్రతిపాదనలు సమర్పించగా, ప్రపంచ బ్యాంకు సూత్రప్రాయంగా రుణానికి ఆమోదం తెలిపిన నేపథ్యంలో వరంగల్ జిల్లాలో ప్రతినిధుల బృందం పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ రుణ సహాయంలో 70 శాతం ప్రపంచ బ్యాంకు రుణంగా, మిగిలిన 30 శాతం రాష్ట్ర ప్రభుత్వ వాటాగా ఉండే విధంగా ప్రతిపాదన రూపొందించినట్లు అధికారులు వివరించారు. వరంగల్ నగర అభివృద్ధికి సంబంధించి ప్రపంచ బ్యాంకు రుణం కింద చేపట్టేందుకు అర్హత కలిగిన ప్రాజెక్టులు, ప్రాజెక్టు ప్రతిపాదనల రూపకల్పన, డీపీఆర్‌ల తయారీ, వాటిని సమర్పించాల్సిన గడువులు తదితర అంశాలపై ప్రతినిధుల బృందం ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్లు, ఇతర అధికారులతో చర్చించింది. వరంగల్ నగరానికి ప్రతిపాదించిన పలు కీలక ప్రాజెక్టుల వివరాలను అధికారులు ప్రపంచ బ్యాంకు బృందానికి అందజేశారు. ముఖ్యంగా అశోక జంక్షన్, భద్రకాళి ఆలయం ప్రాంతాల్లో మల్టీ లెవల్ కార్ పార్కింగ్, సెంట్రల్ ప్లాజా పునర్నిర్మాణం, రోప్‌వే, సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ అభివృద్ధి, సమగ్ర స్టార్మ్ వాటర్ డ్రైనేజీ వ్యవస్థ వంటి ప్రాజెక్టులను ప్రతిపాదించినట్లు తెలిపారు. ఇప్పటికే డీపీఆర్‌లు సిద్ధమై, టెండర్ ప్రక్రియ పూర్తయి అవార్డు దశకు చేరుకున్న ప్రాజెక్టులకు మొదటి ప్రాధాన్యత లభించే అవకాశం ఉందని ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు తెలిపారు. రెండో దశలో డీపీఆర్‌లు సిద్ధమవుతున్న ప్రతిపాదిత ప్రాజెక్టుల వివరాలను సమర్పిస్తే, వాటిని పరిశీలించి అర్హత ఆధారంగా రుణ సహాయానికి పరిగణించే అవకాశం ఉంటుందని వారు వివరించారు. వరంగల్ నగరవ్యాప్తంగా సమగ్ర స్టార్మ్ వాటర్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు సంబంధించిన డీపీఆర్ ఇప్పటికే సిద్ధంగా ఉన్నందున ఈ ప్రాజెక్టును మొదటి దశలోనే ప్రపంచ బ్యాంకు రుణ సహాయానికి ప్రతిపాదించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. మిగిలిన ప్రాజెక్టులకు సంబంధించిన డీపీఆర్‌లను కూడా త్వరితగతిన సిద్ధం చేసి తదుపరి దశలో సమర్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ప్రపంచ బ్యాంకు ప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు వరంగల్ నగరం చారిత్రక, వారసత్వ ప్రాధాన్యత కలిగిన నగరమని పేర్కొంటూ, హెరిటేజ్ మరియు పర్యాటక రంగాల అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. నగరంలోని చారిత్రక ప్రాంతాలను పరిరక్షిస్తూ పర్యాటక మౌలిక వసతులను అభివృద్ధి చేసేలా ప్రాజెక్టులను రూపొందించాలని సూచించారు. హెరిటేజ్ ప్రాజెక్టుల పరిధిలో చేపట్టాల్సిన పనులు, వాటిలో చేర్చాల్సిన అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రపంచ బ్యాంకు మార్గదర్శకాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రతిపాదనలు, డీపీఆర్‌లను సిద్ధం చేసి సమర్పించడం ద్వారా వరంగల్ నగరంలో మౌలిక వసతులు, రవాణా, డ్రైనేజీ, పర్యాటకం, హెరిటేజ్ పరిరక్షణ, పట్టణ సుందరీకరణ తదితర రంగాల్లో సమగ్ర అభివృద్ధికి బాటలు వేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో కుడా సీపీఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, కన్సల్టెంట్ ప్రతినిధి ఆనంద్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.





### పోలీస్ ట్రాన్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్ ఎన్నికల్లో

## నందిపాటి నాగరాజు విజయం

హైదరాబాద్(జై భీమ్ న్యూస్)

పోలీస్ ట్రాన్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్ సంక్షేమ సంఘ ఎన్నికల్లో నందిపాటి నాగరాజు విజయం సాధించారు. ఎస్పీ ఏ. రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్నికలు పారదర్శకంగా, నిష్పాక్షికంగా, ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించినందుకు నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు.తనపై విశ్వాసం ఉంచి వ్యక్తిగత ఓటింగ్ ద్వారా అమూల్యమైన ఓట్లతో గెలిపించిన పోలీస్ ట్రాన్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్ సిబ్బంది అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.తన గెలుపు సిబ్బంది అందరి విజయంగా భావిస్తున్నానని నందిపాటి నాగరాజు పేర్కొన్నారు. తనపై ఉంచిన నమ్మకం ఒక గొప్ప బాధ్యతగా భావించి, సంస్థ సంక్షేమం, సిబ్బంది హక్కులు, సమాన అవకాశాలు, అభివృద్ధి కోసం నిబద్ధతతో పనిచేస్తానని తెలిపారు.సిబ్బంది ఐక్యతే బలమని, వారి ఆశయాల సాధన కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని నాగరాజు పేర్కొన్నారు.

## ఎండీఆర్ చార్జీలతో పండుగ సీజన్ ఎఫెక్ట్

జై భీమ్ న్యూస్, బిజినెస్:

యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) లావాదేవీ రూ. 2,000 దాటితే 0.4 శాతం మర్చంట్ డిస్కౌంట్ రేటు (ఎండీఆర్)ను చెల్లించాలన్న కేంద్ర ప్రభుత్వం నిర్ణయం నేపథ్యంలో వ్యాపారులు నగదు చెల్లింపులకే జై కొడుతున్నారు. మోదీ సర్కార్ తీసుకున్న ఈ నిర్ణయం అక్టోబర్ 15 నుంచి అమల్లోకి రానున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఈ అదనపు భారాన్ని తప్పించుకోవడానికి ఇప్పట్నుంచే రిటైల్ మార్కెట్‌లో వ్యాపారులు తమ కస్టమర్లను వీలైనంత వరకు నగదు రూపంలో చెల్లింపులు జరుపాలని కోరుతున్నారు. 2020 జనవరి నుంచి జీరో ఎండీఆర్ విధానం అమల్లోకి వచ్చిన సంగతి విదితమే. అయితే ఆరున్నరేండ్లు దాటాక కేంద్రం మళ్లీ చార్జీలను ప్రకటించింది. 'ప్రభుత్వం యూపీఐ పేమెంట్స్‌ను తెచ్చినప్పుడు మేము మద్దతిచ్చాం. ఇప్పటికే వివిధ లావాదేవీ చార్జీలను, జీఎస్టీ భారాన్ని మోస్తున్నాం. ఇప్పుడు ఎండీఆర్ చార్జీలు అమలైతే ఇక నగదు లావాదేవీలనే ప్రోత్సహిస్తాం' అని ఢిల్లీలోని కమలానగర్ మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షుడు నితిన్ గుప్తా అన్నారు. కాగా, యూపీఐ ఎండీఆర్.. పండుగ సీజన్ అమ్మకాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపగలదని భారతీయ రిటైలర్ల సంఘం (ఆర్ఏఐ) ఆందోళన వ్యక్తం చేస్తున్నది. ఇన్నాళ్లూ డిజిటల్ పేమెంట్స్‌ను ప్రోత్సహించిన చిరు వ్యాపారులు ఇకపై నగదు చెల్లింపుల దిశగా వెళ్లే అవకాశాలున్నాయని హెచ్చరించింది. మంగళవారం ఈ ఎండీఆర్ చార్జీలను కేంద్రం పరిచయం చేసిన విషయం తెలిసిందే. రూ. 2,000 దాటిన యూపీఐ చెల్లింపులపై ఎండీఆర్ చార్జీలకు అదనంగా 18 శాతం వస్తు, సేవల పన్ను (జీఎస్టీ)ను వ్యాపారులు చెల్లించాల్సి రావచ్చన్న అంచనాలు వినిపిస్తున్నాయి. ఇవే నిజమైతే ప్రతిపాదిత ఎండీఆర్ చార్జీలు.. ఖజానాకు రూ. 3,500-4,000 కోట్ల మేర ఆదాయాన్ని పెంచవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే నమోదిత వ్యాపారులు ఈ భారం నుంచి ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ)ను క్లెయిమ్ చేసుకోవడం ద్వారా ఊరట పొందవచ్చనీ ఎక్స్‌పర్ట్స్ అంటున్నారు.ఎండీఆర్ చార్జీలపై వెనుకకు తగ్గే ప్రసక్తే లేదని బుధవారం కేంద్ర ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. రూ. 2,000 దాటిన యూపీఐ చెల్లింపులపై విధించిన ఎండీఆర్ చార్జీల విషయంలో పునరాలోచన ఏమైనా ఉందా? అన్న ప్రశ్నకు అలాంటిదేమీ లేదని ఓ ప్రభుత్వ ఉన్నతాధికారి ఒకరు చెప్పారు. నిజానికి యూపీఐ సిస్టమ్ పరిచయం చేస్తున్నప్పుడే ఈ చార్జీల విధింపు నిర్ణయాన్ని తీసుకున్నట్టు ఆయన తెలిపారు. ఈ చార్జీలతో యూపీఐ స్వయం సుస్థిరమవుతుందన్నారు.నిర్ణీత పర్సన్-టు-మర్చంట్ లావాదేవీలపై ఎండీఆర్‌ను విధిస్తూ మోదీ సర్కార్ తీసుకున్న నిర్ణయంపై సుప్రీం కోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైంది. పారదర్శకత లేదా ప్రజాభిప్రాయం లేకుండానే, సరైన భద్రతా ప్రమాణాలను పాటించకుండానే ఈ చార్జీలను ప్రకటించారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ క్రమంలోనే పేమెంట్ అండ్ సెటిల్మెంట్ సిస్టమ్స్ యాక్ట్ 2007లోని సెక్షన్ 10ఏ సవరణకున్న రాజ్యాంగ చెల్లుబాటును పిటిషనర్ సవాల్ చేశారు.

### మాపై ఎడీఆర్ ఛార్జీల

# భారం వద్దు..!



- ప్రభుత్వాన్ని మినహాయింపు కోరుతున్న పెట్రో డీలర్స్..!

జై భీమ్ న్యూస్, బిజినెస్:

ఛార్జీల నుంచి మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని పెట్రో డీలర్లు కోరుతున్నారు. పెట్రోల్ బంకుల్లో ఇం ధనం అమ్మకాలపై యూపీఐ ద్వారా చేసే చెల్లింపులకు వర్తించే మర్చంట్ డిస్కౌంట్ రేట్ నుంచి తమకు మినహాయింపు ఇవ్వాలని పెట్రోల్ డీలర్లు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ అంశంపై 'ఆల్ ఇండియా పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ ప్రతినిధులు గురువారం కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులతో సమావేశమై చర్చలు జరిపారు. కొత్త యూపీఐ నిబంధనల ప్రకారం.. పెట్రోల్, డీజిల్ కొనుగోళ్లలో రూ. 2,000 దాటిన ప్రతి లావాదేవీపై రూ. 5 ఎండీఆర్ ఛార్జీ విధిస్తున్నారు. దేశవ్యాప్తంగా పెట్రోల్ బంకుల్లో జరిగే మొత్తం కొనుగోళ్లలో సుమారు 30 నుంచి 40 శాతం లావా దేవీలు ఈ పరిదిలోకి వస్తాయని డీలర్లు చెబుతున్నారు. పెట్రోల్ అమ్మకాలు నిర్దేశిత కమీషన్లపై ఆధారపడి జరుగు తాయని, ఈ అదనపు ఎండీఆర్ ఛార్జీల భారం తమ మార్జిన్లను దెబ్బతీస్తుం దని డీలర్ల సంఘం ఆందోళన వ్యక్తం చేసింది.ఈ సమావేశంలో మంత్రిత్వ శాఖ అధికారులు ఎండీఆర్ విధింపు వెనుక ఉన్న కారణాలను వివరిం చారు. దేశంలో యూపీఐ డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధి, విస్తరణకు ఈ ఛార్జీలు అవసరమని వారు తెలిపారు. మరోవైపు దేశవ్యాప్తంగా డిజిటల్ చెల్లింపు లను ప్రోత్సహించడంలో తాము ముందు వరుసలో ఉన్నా మని, ప్రభుత్వంతో కలిసి పనిచేశామని ఏఐపీడీఏ గుర్తుచేసింది. ఎండీఆర్ అనేది ప్రభుత్వంగానీ, ఎన్‌పీసీఐ గానీ వసూలు చేసే పన్ను కాదని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గతంలోనే స్పష్టం చేసింది.యూపీఐ వ్యవస్థ నిర్వహణ, విస్తరణకు సహకరించేందుకు ఈ మొత్తాన్ని బ్యాంకులకు, పేమెంట్ అప్లికేషన్ ప్రొవైడర్లకు పంచుతారని తెలిపింది. ఇంధనం, రైల్వేలు, టెలికామ్, బీమా, వ్యవసాయం వంటి తక్కువ మార్జిన్లు ఉండే కీలక రంగాల్లో రూ. 2,000 దాటిన లావాదేవీలకు ఈ రూ. 5 ఫ్లాట్ ఛార్జీని వర్తింపజేస్తున్నారు. ప్రభుత్వంతో చర్చలు కొనసాగిస్తామని, వినియోగదా రులు, డీలర్లు, యూపీఐ భాగస్వాములు అందరికీ ఆ మోద యోగ్యమైన పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నామని ఏఐపీడీఏ పేర్కొన్నది.

## టాటా గ్రూప్ చైర్మన్‌గా ఎన్ చంద్రశేఖరన్

జై భీమ్ న్యూస్, బిజినెస్:

టాటా గ్రూప్ చైర్మన్‌గా ఎన్ చంద్రశేఖరన్ మరోసారి నియమితులయ్యారు. టాటా సన్స్ గ్రూప్ ఆయనను చైర్మన్‌గా మూడోసారి నియమించింది. ఐదేళ్లపాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారు. గురువారం ముంబైలో జరిగిన బోర్డు మీటింగ్‌లో చంద్రశేఖరన్ నియామకంపై నిర్ణయం తీసుకున్నారు. వరుసగా రెండుసార్లు టాటా గ్రూప్ చైర్మన్‌గా ఎన్నికైన చంద్రశేఖరన్ గత ఆగష్టు 12న ఈ బాధ్యతల నుంచి తప్పుకొంటున్నట్లు ప్రకటించారు. తన పదవీ కాలం ముగిసిన తర్వాత మళ్లీ బాధ్యతల్లో కొనసాగలేనని స్పష్టం చేశారు.అయితే, చంద్రశేఖరన్‌నే మళ్లీ నియమించడానికి బలమైన కారణ ఉంది. స్టాక్ మార్కెట్‌లో లిస్టింగ్‌కు సంబంధించి మినహాయింపు కోరుతూ టాటా గ్రూప్ ఇటీవల ఆర్బీఐకి దరఖాస్తు చేసుకుంది. కానీ, ఈ దరఖాస్తును ఆర్బీఐ తిరస్కరించింది. దీంతో స్టాక్ మార్కెట్‌లో లిస్టింగ్ కావడం అనివార్యం కానుంది. ఈ నేపథ్యంలో చైర్మన్‌గా నాయకత్వ మార్పు మంచిది కాదనే ఉద్దేశంతో తిరిగి చంద్రశేఖరన్‌నే నియమించాలని బోర్డు భావించింది. టాటా గ్రూప్‌లో అత్యధిక వాటా కలిగిన టాటా సన్స్‌కు ఈ నియామకం చాలా కీలకం.ఆయన నియామకంతో స్టాక్ మార్కెట్ లిస్టింగ్‌కు సంబంధించిన ప్రక్రియ సజావుగా సాగుతుందని కంపెనీ వర్గాలు భావిస్తున్నాయి. 2017 నుంచి ఆయన ఈ పదవిలో కొనసాగుతున్నారు. మరో ఐదేళ్లపాటు చైర్మన్‌గా ఉంటారు.



2017లో తొలిసారి చైర్మన్ కాగా, 2022లో మరోసారి నియమితులయ్యారు. ఆయన పదవీ కాలం ఫిబ్రవరి 2027 వరకు ఉంది. చంద్రేశఖరన్ నాయకత్వంలో టాటా గ్రూప్ అనేక వ్యాపారాలకు విస్తరించింది. ముఖ్యంగా టెక్నాలజీ, డిజిటల్ రంగాల్లో దూసుకెళ్తోంది.చంద్రశేఖరన్‌ను చైర్మన్‌గా నియమించినప్పటికీ.. ఈ విషయంలో ఆయన నిర్ణయం కీలకం కానుంది. ఆయనను పదవిలో కొనసాగాల్సిందిగా ది నామినేషన్ అండ్ రెమ్యునరేషన్ కమిటీ విజ్ఞప్తి చేస్తుంది. అనంతరం ఆయన అంగీకరిస్తే మరోసారి చైర్మన్‌గా కొనసాగుతారు.

## యూపీఐ ట్రాన్సాక్షన్..డబ్బులు కట్ అయ్యాయా?





జై భీమ్ న్యూస్, బిజినెస్:

కొన్నిసార్లు యూపీఐలో పేమెంట్స్ చేస్తున్నప్పుడు ట్రాన్సాక్షన్ ఫెయిల్ అయినా బ్యాంక్ ఖాతాలో డబ్బులు కట్ అవుతాయి. ఇది చూసి చాలా మంది కంగారు పడుతుంటారు. టెక్ నిపుణులు మాత్రం ఇదేమీ పెద్ద సమస్య కాదని, దానికి ఆందోళన అసలే అవసరం లేదని చెబుతున్నారు. విఫలమైన లావాదేవీలో కట్ అయిన డబ్బులు నిర్దిష్ట కాలపరిమితి లోపు తిరిగి ఖాతాకు బదిలీ అవుతాయని వివరిస్తున్నారు. అయితే కొన్ని ప్రత్యేక సందర్భాల్లో సొమ్ము వెనక్కు రాదు. అలాంటప్పుడు ఏం చేయాలో తెలుసుకుందాం.మొదటి ట్రాన్సాక్షన్ విఫలం కాగానే చాలామంది రెండోసారి పేమెంట్ చేయడానికి సిద్ధమవుతారు. అది తప్పు. ఇలాంటి సమయంలో ముందు మొదటి లావాదేవీ నిజంగా ఫెయిల్ అయిందా.. లేదా? అన్నది స్పష్టంగా తెలుసుకోవాలి. దాని లేటెస్ట్ స్టేటస్‌ను గమనించాలి. ఇందుకోసం యూపీఐ యాప్‌లో లావాదేవీ ఐడీ, స్థితి, మిగతా వివరాలు చూడండి. ఆ తరువాత బ్యాంక్ బ్యాలెన్స్, బ్యాంక్ నుంచి వచ్చిన ఎస్ఎమ్ఎస్ చెక్ చేయండి. సాధారణంగా కట్ అయిన నగదు తిరిగి ఖాతాలో క్రెడిట్ అవ్వడానికి 1 నుంచి 5 రోజుల (బిజినెస్ డేస్) సమయం పడుతుంది. ఒకవేళ నిర్ణీత కాలం దాటినా డబ్బు వాపసు రాకపోతే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. యూపీఐ సహాయ వ్యవస్థకు ఫిర్యాదు చేసి సమస్యను పరిష్కరించుకోవచ్చు. ఇందుకోసం ట్రాన్సాక్షన్ ఐడీ, డేట్ తదితర వివరాలు కావాలి. ఫిర్యాదు చేసినా నగదు రాకపోతే వెంటనే బ్యాంక్‌కు వెళ్లాల్సి ఉంటుంది. పూర్తి వివరాలు పరిశీలించిన బ్యాంక్ పరిష్కారం చూపిస్తుంది.

## ఫెడ్ రేట్లు 0.25 శాతం పెంపు

జై భీమ్ న్యూస్, బిజినెస్:

అమెరికాలో వడ్డీ రేట్లు పెరిగాయి. కీలక వడ్డీ రేట్లను పావు శాతం పెంచుతున్నట్లు బుధవారం అర్ధరాత్రి (భారత కాలమానం ప్రకారం) అమెరికా కేంద్ర బ్యాంకు ఫెడ్ రిజర్వు చైర్మన్ కెవిన్ వార్ష్ ప్రకటించారు. వార్ష్ అధ్యక్షతన సమావేశమైన 12 మంది సభ్యుల ఫెడరల్ ఓపెన్ మార్కెట్ కమిటీ (ఎఫ్ఓఎంసీ) ఇందుకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. దీంతో అమెరికాలో కీలక వడ్డీ రేట్ల శ్రేణి ప్రస్తుత 3.5-3.75 శాతం నుంచి 3.75-4.00 శాతానికి చేరాయి. 2023 జూలై తర్వాత ఫెడ్ రేట్లు పెంచడం ఇదే మొదటిసారి. ఆగస్టు నెల రిటైల్ ద్రవ్యోల్బణం 3.4 శాతానికి ఎగబాకడం ఇందుకు ప్రధాన కారణంగా భావి స్తున్నారు. ఇరాన్‌తో యుద్ధం కొనసాగి ద్రవ్యోల్బణం ఇలానే కోరలు చాస్తే, డిసెంబరులోగా మరోసారి వడ్డీరేట్లు పెంచక తప్పదని కెవిన్ వార్ష్ స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. వడ్డీ రేట్లు తగ్గించాల్సిందేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొట్టికాయలు వేస్తున్నప్పటికీ ఫెడ్ రిజర్వు వడ్డీ రేట్లు




పెంచడం గమనార్హం.భారత్‌పైనా ప్రభావం: ఫెడ్ రేట్ల పెంపు మన దేశాన్నీ ప్రభావితం చేయనుంది. దీంతో ప్రధాన కరెన్సీలతో డాలర్ మారకం రేటు బలపడి రూపాయి తీవ్ర ఒత్తిడికి లోనయ్యే ప్రమాదం కనిపిస్తోంది. అలాగే, అమెరికా ప్రభుత్వ రుణ పత్రాల(బాండ్ల)పై వడ్డీ రేట్లు మరింత పెరగనున్నాయి. దీంతో విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐ) భారత ఈక్విటీ మార్కెట్‌లో దూకుడుగా అమ్మకాలకు దిగే ప్రమాదం కనిపిస్తోంది.




## అవన్నీ వదంతులే.. ?

జై భీమ్ న్యూస్, బిజినెస్:

రెండు వేలకు పైబడిన మర్చెంట్ యూపీఐ లావాదేవీలపై ఎమ్‌డీఆర్ చార్జీలు విధించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. వచ్చే నెల నుంచి ఈ చార్జీలు అమల్లోకి రానున్నాయి. అయితే, ఎమ్‌డీఆర్ చార్జీలపై జీఎస్టీని వ్యాపారులు భరించాలంటూ వస్తున్న వార్తలను ప్రభుత్వ వర్గాలు తాజాగా ఖండించాయి. ఎమ్‌డీఆర్‌పై జీఎస్టీని ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ రూపంలో రాబట్టుకోవచ్చని పేర్కొన్నాయి.'యూపీఐపై జీఎస్టీ అనేది వదంతి మాత్రమే. దాన్ని ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ రూపంలో రాబట్టుకోవచ్చు. ఏదైనా సమస్య తలెత్తితే జీఎస్టీ మండలి దృష్టిసారిస్తుంది' అని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ఎమ్‌డీఆర్ విధింపుతో నగదు లావాదేవీలు పెరుగుతాయని కూడా ప్రభుత్వం భావించట్లేదని సమాచారం. యూపీఐ లావాదేవీలు తగ్గవని కూడా ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.కొత్త రూల్స్ ప్రకారం, అక్టోబర్ 15 నుంచి రూ. 2 వేలకు పైబడిన యూపీఐ మర్చెంట్ లావాదేవీలపై 0.4 శాతం ఎమ్‌డీఆర్ చార్జీని విధించనున్నారు. అయితే, ఒక్కో లావాదేవీపై ఎమ్‌డీఆర్ చార్జీ గరిష్ఠంగా రూ. 300లు మాత్రమే ఉండాలి. ఇక రైల్వే, టెలికమ్, ఇన్సూరెన్స్, ఇంధనం వంటి లావాదేవీల్లో ఒక్కో ట్రాన్సాక్షన్‌కు రూ. 5 చొప్పున ఎమ్‌డీఆర్ విధిస్తారు. ఇక ఈ వ్యవస్థలో లొసుగులకు చెక్ పెట్టేందుకు కేంద్రం పేమెంట్ అగ్రిగేటర్‌లతో కూడా సంప్రదింపులు జరుపుతోంది. ఇదిలా ఉంటే ఎమ్‌డీఆర్‌పై జీఎస్టీతో (18 శాతం) ఏటా రూ. 4 వేల కోట్ల వరకూ ప్రభుత్వానికి నిధులు సమకూరే అవకాశం ఉందని ఏఎమ్ఆర్‌జీ గ్లోబల్ సంస్థ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. రిజిస్టర్డ్ వాణిజ్య సంస్థలకు మాత్రం ఐటీసీ వల్ల జీఎస్టీ భారం కొంత వరకూ తగ్గుతుందని అన్నారు.

## స్వల్ప లాభాలతో ముగిసిన నిఫ్టీ..




జై భీమ్ న్యూస్, బిజినెస్:

భారతీయ స్టాక్ మార్కెట్లు రోజంతా తీవ్ర ఒడిదుడుకుల మధ్య సాగి అంతిమంగా మిశ్రమంగా ముగిశాయి. యుఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల నిర్ణయాలు, అంతర్జాతీయ మార్కెట్ సంకేతాల నేపథ్యంలో బెంచ్ మార్క్ సూచీలు పరిమిత శ్రేణిలోనే ట్రేడ్ అయ్యాయి.ఈ ఉదయం 10:55 గంటల సమయంలో నిఫ్టీ 23,363.55 వద్ద నాటి గరిష్ఠాన్ని తాకింది. సెన్సెక్స్ కూడా 74,677.56 వద్ద గరిష్ఠానికి చేరింది. మార్కెట్‌లో లాభాల స్వీకరణ చోటుచేసుకోవడంతో ఒంటిగంట సమయంలో ఇండెక్స్‌లు క్రమంగా లాభాలను కోల్పోయాయి. సెన్సెక్స్ 74,163.95 వద్ద నాటి కనిష్ఠ స్థాయికి పడిపోగా, నిఫ్టీ 23,193.65 కనిష్ఠాన్ని తాకింది.సెషన్ ముగిసే సమయంలో హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, డాక్టర్ రెడ్డీస్, ఎస్‌బీఐ లైఫ్, భారత్ ఎలక్ట్రానిక్స్ వంటి హెవీవెయిట్ షేర్ల మద్దతుతో నిఫ్టీ లాభాల్లోకి వచ్చి ముగియగా, సెన్సెక్స్ స్వల్ప నష్టంతో ముగిసింది. హెల్త్‌కేర్, ఆటో, లైఫ్ ఇన్సూరెన్స్, ఫార్మా రంగాలు సానుకూలంగా రాణించగా.. ఓఎన్‌జీసీ, టైటాన్, ఐటీ రంగానికి చెందిన హెచ్‌సీఎల్ టెక్, ఇన్ఫోసిస్ వంటి షేర్లలో విక్రయాల ఒత్తిడి కనిపించింది.

# 'బేబీ' జోడీ హిట్ కొట్టిందా..?

**జై భీమ్ న్యూస్, సినిమా :**

'బేబీ' లాంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య కలిసి చేసిన సినిమా కావడం, '#90ం' వెబ్ సిరీస్‌తో బుల్లితెరపై హిట్ కొట్టిన ఆదిత్య హాసన్ వెండితెరపై అడుగు పెట్టడం, వరుస విజయాలు అందుకుంటున్న నాగవంశీ నిర్మాణంలో రావడం.. ఇలా అంతా సక్సెస్‌ఫుల్ కాంబినేషన్ లో మంచి క్రేజ్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది 'ఎపిక్: ఫస్ట్ సెమిస్టర్'. మరి ప్రేక్షకులకు ఎలాంటి అనుభూతిని పంచింది? బేబీ జోడీ మరో హిట్ కొట్టిందా? రివ్యూలో చూద్దాం.ఆనంద్ దేవరకొండ సినిమాలు

**కథ:**

ఆదిత్య (ఆనంద్ దేవరకొండ) వనపర్తిలో డిగ్రీ పూర్తి చేసి సినిమా దర్శకుడు కావాలని షార్ట్ ఫిలిమ్స్ చేస్తుంటాడు. సినీ పరిశ్రమ అంటేనే రిస్క్ అని భావించిన తండ్రి చంద్రశేఖర్ (శివాజీ) ఆదిత్యని చదువుల కోసం లండన్ పంపిస్తాడు. అక్కడ కదలి (వైష్ణవి చైతన్య) పరిచయం అవుతుంది. ఆ పరిచయం ప్రేమగా మారుతుంది. ఆ ప్రేమ ఎటు దారి తీసింది? ఆదిత్య డైరెక్టర్ అయ్యాడా? ఆదిత్య, కదలి పెళ్లి విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకున్నారు? అనేది మిగతా కథ.

**విశ్లేషణ:**

యూనివర్స్‌కు కొనసాగింపుగా అందులో చిన్న కొడుకు పాత్ర చుట్టూ ఈ కథని రూపొందించాడు దర్శకుడు ఆదిత్య. నిజానికి చాలా మంచి ఆలోచన ఇది. 90ం కుర్రాళ్ల ఎమోషన్స్, కెరీర్, ఆర్థిక సమస్యలు, ప్రేమ, పెళ్లి విషయంలో వారి ఆలోచనలకు అద్దం పట్టేలా ఒక యూత్‌ఫుల్ రొమాంటిక్ కథ చెప్పే ప్రయత్నం చేశాడు.

కొన్ని మలయాళం సినిమాల్లో చెప్పుకోవడానికి పెద్ద కథ ఉండదు కానీ సన్నివేశాల్లో మ్యాజిక్ ఉంటు ంది. దర్శకుడు ఆదిత్య ఈ సినిమా కోసం అదే దారిని అనుసరించాడు. ఇందులో చెప్ప డానికి పెద్ద సంఘర్షణ ఉండదు కానీ తెరపై వచ్చే సన్నివేశాలు మాత్రం కాలక్షేపాన్ని ఇస్తాయి.తాజా సినిమాలు చూడండిఆదిత్య షార్ట్ ఫిలిమ్స్, స్నేహితులు, ఫ్యామిలీ మూమెంట్స్‌తో కథ చాలా కూల్‌గా మొదలవుతుంది. లండన్‌కి షిఫ్ట్ అయిన తర్వాత వచ్చిన ప్రేమకథలో హీరోయిన్ క్యారెక్టరైజేషన్ ఆసక్తి కలిగిస్తుంది. ఈ ప్రేమకథ చాలా మోడ్రన్‌గా ఉంటుంది. ఈ ప్రేమకథలో సమాజంలోని కులాల పట్టింపులను కూడా ప్రస్తావించారు. కానీ అది సెన్సార్ కావడంతో అందులోని ఎమోషన్ ఆడియన్స్‌కి సరిగ్గా రిజిస్టర్ అవ్వదు.సెకండ్ హాఫ్‌లో ప్రేమకథ మెల్లమెల్లగా బాధ్యతలు, కెరీర్ భయాల చుట్టూ నడుస్తుంది. ఈ క్రమంలో వచ్చే భావోద్వేగాల్లో నిజాయితీ కనిపిస్తుంది. ఈ కథని హీరోయిక్‌గా చెప్పొచ్చు కానీ దర్శకుడు రియాలిటీ చెక్‌కి ప్రాధాన్యత ఇచ్చాడు. నిజజీవితంలో కెరీర్, ప్రేమ, పెళ్లి లాంటి నిర్ణయాలు ఎంత జాగ్రత్తగా తీసుకోవాలో ఈ ప్రేమకథతో చూపించే ప్రయత్నం బావుంది. కాకపోతే ఇది ఫస్ట్ సెమిస్టర్ మాత్రమే. కథని సగంలోనే ఉంచారు. దీంతో అసంపూర్ణమైన కథని చూ



శామా అనే ఫీలింగ్ సహజంగానే కలుగుతుంది.

**నటీనటుల నటన:**

ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జోడీ చూడముచ్చటగా ఉంది. ఆనంద్ దేవరకొండ పాత్రలో ఒదిగిపోయాడు. ఆ పాత్రలో అమాయకత్వం, భయం, కెరీర్ పట్ల ఉన్న బాధ్యత, ఫ్యామిలీ ఎమోషన్ అన్నీ చక్కగా పలికించాడు. వైష్ణవి మోడ్రన్ అమ్మాయిలా కనిపించింది. తన లుక్స్, స్క్రీన్ ప్రెజెన్స్ బావుంది. శివాజీ, వాసుకి పాత్రల్లో ఎమోషన్ వర్క్ అవుట్ అయ్యింది. దర్శకుడు కళ్యాణ్ శంకర్ ఓ పాత్రలో నవ్వించాడు.

**టెక్నికల్‌గా :**

హెషామ్ పాటలు, నేపథ్య సంగీతం ఫీల్‌గుడ్ వైబ్ క్రియేట్ చేశాయి. నిర్మాణం ఉన్నతంగా ఉంది. లండన్ విజువల్స్ ప్రేమకథకి కలర్‌ఫుల్ టోన్ యాడ్ చేశాయి. దర్శకుడు కథ కంటే సన్నివేశాలపై ఎక్కువ దృష్టి పెట్టాడు. తను రాసిన డైలాగ్స్ కూడా క్యాచీగా ఉన్నాయి.కొత్త సినిమాలు

**ప్లస్ పాయింట్స్:**

ఆనంద్, వైష్ణవి జోడీ,యూత్‌ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్,నిర్మాణ విలువలు

**మైనస్ పాయింట్స్ :**

అసంపూర్ణంగా అనిపించే కథ
కొన్ని సాగదీత సన్నివేశాలు

**రేటింగ్: 3/5**

## ప్రధాని మోదీకి చిరంజీవి, నాగార్జున, మహేష్ బాబు, పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు

**జై భీమ్ న్యూస్, సినిమా :**

భారత ప్రధాని నరేంద్ర మోదీ నేడు (సెప్టెంబర్ 17) తన పుట్టినరోజును జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు ఆయనకు బర్త్ డే విషెస్ తెలిపారు. చిరంజీవి, నాగార్జున, మహేష్ బాబు, పవన్ కళ్యాణ్ వంటి టాలీవుడ్ సెలబ్రిటీలు సైతం సోషల్ మీడియా వేదికగా మోదీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన సేవలను కొనియాడుతూ, మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు."ప్రధానమంత్రి నరేంద్ర మోదీజీకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. మీ బలం, వివేకం, మొక్కవోని సంకల్పం మరింత బలపడాలని కోరుకుంటున్నాను. ప్రతి సవాలు మీ స్ఫూర్తిని దృఢపరిచి, మీ లక్ష్యాన్ని మరింత లోతుగా చాటిచెప్పాలని ఆకాంక్షిస్తున్నాను. మన గొప్ప దేశాన్ని నడిపించే మీ నిస్వార్థ ప్రయాణంలో మీకు మంచి ఆరోగ్యం, మనశ్శాంతి, అపారమైన శక్తి లభించాలని కోరుకుం టున్నాను. "ప్రధానమంత్రి నరేంద్రమోదీకి నా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. మీకు ఎల్లప్పుడూ మంచి ఆరోగ్యం, ఆనందం, బలం కలగాలని కోరుకుంటున్నాను సార్. వికసిత్ భారత్ కోసం మీ నాయకత్వం, దార్శనికత దేశవ్యాప్తంగా లక్షలాది మందికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి. దేశానికి మీరు చేస్తున్న అవిశ్రాంత కృషికి, నిస్వార్థ సేవకు చలించి, నేను సేవా సంకల్ప్ అభియాన్‌లో చేరుతున్నాను. ఈ కార్యక్రమానికి నా వంతు సహకారంగా, రాబోయే నెలల్లో 1000 మంది మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందిస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను" అని రామ్ చరణ్ పోస్ట్ చేశారు."మన గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీజీకి పుట్టినరోజు శుభాకాంక్షలు.. ఎప్పుడూ ఆగకుండా, విశ్రాంతి లేకుండా పనిచేస్తూ, ఎల్లప్పుడూ భారతదేశానికే ప్రథమ ప్రాధాన్యతనిచ్చే నాయకుడు.. ఆయన స్ఫూర్తి ప్రతి భారతీయుడికి ఆదర్శం" అని మహేష్ బాబు రాసుకొచ్చారు."మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. మీ ప్రస్థానం అద్భుతమైన సంకల్ప బలానికి, క్రమశిక్షణకు, భారతావనికి సేవ చేయాలనే అచంచలమైన నిబద్ధతకు నిదర్శనం. బలమైన, స్వయం సమృద్ధ భారతం పట్ల మీ దార్శనికత, మీ సేవా భావం కోట్లాది మందికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి. మన గొప్ప దేశానికి సేవ చేయడానికి మీకు మంచి ఆరోగ్యం, ఆనందం, మరింత శక్తి లభించాలని ఆకాంక్షిస్తున్నాను. మీకు రాబోయే ఏడాది అద్భుతంగా ఉండాలని కోరుకుంటున్నాను" అని చిరంజీవి పేర్కొన్నారు."గౌరవనీయులైన మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు. నా జీవితకాలంలో మన దేశానికి నాయకత్వం వహించిన ఎంతోమంది ప్రధాన మంత్రులను నేను చూశాను. వారిలో మీరు అత్యుత్తమ నాయకులలో ఒకరిగా నాకు కనిపిస్తారు. మీ క్రమశిక్షణ, దృఢ సంకల్పం, భారతదేశం పట్ల మీకున్న అచంచలమైన అంకితభావం నాలో మీ పట్ల ఎంతో గౌరవాన్ని కలిగించాయి. మీకు మంచి ఆరోగ్యం, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని, అలాగే ప్రజలకు సేవ చేస్తూ దేశాన్ని మరింత ఉన్నత శిఖరాలకు నడిపించే శక్తిని మీకు ఇవ్వాలని శ్రీ వేంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తున్నాను" అని మోహన్ బాబు పోస్ట్ చేశారు.

## 'ది ప్యారడైజ్' సెప్టెంబర్ 24న విడుదలకు సిద్ధం..?

**జై భీమ్ న్యూస్, సినిమా :**

హీరో నాని, డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్ లో తెరకెక్కుతున్న సినిమా 'ది ప్యారడైజ్'. దీని కంటే ముందు వీరిద్దరి కాంబోలో 'దసరా' అనే సినిమా వచ్చిన సంగతి తెలిసిందే. 2023 సమ్మర్ లో రిలీజైన ఈ చిత్రం.. బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ సక్సెస్ సాధించింది. ప్రపంచ వ్యాప్తంగా రూ.100 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసింది. అప్పటికి ఇది నాని కెరీర్ లో ఫస్ట్ 100 కోట్ల సినిమా. డెబ్యూతోనే శ్రీకాంత్ వంద కోట్ల డైరెక్టర్ అయ్యాడని ఇండస్ట్రీలో అందరూ కొనియాడారు. అయితే 'దసరా' ఫలితం పట్ల శ్రీకాంత్ సంతృప్తిగా లేడట. ఈ విషయాన్ని నాని స్వయంగా చెప్పారు.'ది ప్యారడైజ్' మూవీ ప్రమోషన్స్ లో భాగంగా చిత్ర బృందం యాంకర్ ప్రదీప్ తో కలిసి ఓ స్పెషల్ ఇంటర్వ్యూ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ ఓదెలతో రెండో సినిమా చేయడం గురించి నాని మాట్లాడారు. "శ్రీకాంత్ ఏ సినిమా చేస్తున్నామని చెప్పకముందే, ఎలాంటి సినిమా చేయాలనుకుంటున్నాడో చెప్పాడు. 'దసరా' హిట్టయిన తర్వాత నేను వేరే సినిమా షూటింగు చేస్తున్నాను. సినిమా బ్లాక్ బస్టర్ అయిందని అందరం హ్యాపీ ఫీలింగ్ లో ఉన్నాం. నెక్స్ట్ ఫిలిం ఏం చేస్తాడా? అని అనుకుంటుంటే.. ఒకరోజు నా దగ్గరకు చాలా డల్ గా వచ్చాడు. 'దసరాతో అనుకున్నది సరిగ్గా చేయలేకపోయాన.. సారీ అన్నా' అన్నాడు. ఇతనేంటి సినిమా హిట్టయిన తర్వాత సారీ చెబుతున్నాడు అనుకున్నాను""ఫస్ట్ సినిమాకి నాకు ఏం కావాలో తెలుసు కానీ, ఎలా అచీవ్ చేయాలో తెలియలేదు. కానీ ఇప్పుడు నాకు అంతా అర్థమైంది. ఈసారి సినిమా చేస్తే మాత్రం, ఇలా ఉండాలి? ఇలా ఒక మ్యాడ్ నెస్ క్రియేట్ చేయాలి.. సినిమాలో ఉండే ఇంటెన్సిటీని మంచి ఏదొక సెటప్ టచ్ చేయాలి.. థియేటర్లో సినిమా




మా చూస్తున్న వాళ్లకు ఆ ఫీలింగ్ క్రియేట్ చేయాలి' అంటూ జనరల్ థాట్స్ శ్రీకాంత్ నాతో షేర్ చేసుకున్నాడు. అప్పటికి కథ రెడీ అవ్వలేదు. కథేంటో మనకే తెలియదు కానీ.. మనం ఈ సినిమా చేస్తున్నామని అప్పుడే నాకు అర్థమైపోయింది. సరే నువ్వు అంతా రెడీ చేసుకుని నాకు చెప్పు అన్నాను. కథ డెవలప్ చేయడానికి 3 నెలల సమయం అడిగాడు. 7-8 నెలలు దాకా మళ్లీ కనిపించలేదు. ఒకరోజు వచ్చి ప్యారడైజ్ కోర్ ఐడియా, సెటప్ గురించి చెప్పాడు. ముందే ఆ సినిమా చేయాలని ఫిక్స్ అయి ఉన్నాను కాబట్టి, మరో ఆలోచన లేకుండా చేస్తున్నానని చెప్పాను" అని నాని తెలిపారు.'ది ప్యారడైజ్' చిత్రాన్ని సినిమాస్ బ్యానర్ పై సుధాకర్ చెరుకూరి భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఇందులో నాని జడల్ పాత్రలో కనిపించనున్నారు. కయాడు లోహర్ హీరోయిన్ గా నటిస్తోంది. మంచు మెహన్ బాబు, రాఘవ్ జుయల్, సోనాలి కులకర్ణి, సంపూర్ణేష్ బాబు కీలక పాత్రలు పోషి స్తున్నారు. అనిరుధ్ సంగీతం సమకూరుస్తున్నారు. ఈ సిని మాని సెప్టెంబర్ 24న గ్రాండ్ రిలీజ్ చేయనున్నారు.

## 'రాకా'.. '37' పోస్టర్‌తో ఆసక్తిని రేకెత్తించిన అట్లీ..?




**జై భీమ్ న్యూస్, సినిమా :**

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'రాకా'. సన్ పిక్చర్స్ బ్యానర్ లో భారీ స్థాయిలో ఈ సోషియో ఫాంటసీ యాక్షన్ సినిమా రూపొందుతోంది. ప్రస్తుతం సెట్స్ మీద ఉన్న ఈ మూవీ.. గత కొన్ని నెలలుగా సైలెంట్‌గా షూటింగ్ జరుగుతోంది. ఇప్పటికే రిలీజ్ చేసిన ఈ మూవీ టైటిల్ పోస్టర్, బన్నీ లుక్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి ఓ ఇంట్రెస్టింగ్ పోస్టర్ వదిలారు.కేవలం '37' అనే సంఖ్య మాత్రమే ఉన్న ఒక పోస్టర్‌ను సన్ పిక్చర్స్ సంస్థ సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇందులో ఆ నంబర్, 'రాకా' టైటిల్ తప్ప ఇతర వివరాలు ఇంకేమీ లేవు. ఈ మిస్టరీ నంబర్ పోస్టర్ ఇప్పుడు అల్లు అర్జున్ అభిమానులతో పాటు మూవీ లవర్స్ అందరిలో ఆసక్తిని రేకెత్తిస్తోంది. అసలు ఆ '37' కి అర్థం ఏంటా అని ఫ్యాన్స్ జుట్టు పీక్కుంటున్నారు. దీనిపై రకరకాల థియరీలు వస్తున్నాయి. సెప్టెంబర్ 21న డైరెక్టర్ అట్లీ బర్త్ డే ఉండటంతో, '37' వెనుక ఉన్న అసలు రహస్యం ఏంటనేది ఆ రోజు వెల్లడిస్తారని అభిమానులు భావిస్తున్నారు.'రాకా' మూవీ ఫస్ట్ లుక్ లో అల్లు అర్జున్ బీస్ట్ లుక్ లో కనిపించి అందర్నీ సర్ప్రైజ్ చేశారు. దీంతో పాటుగా మరో మూడు పాత్రలు పోషిస్తున్నట్లు టాక్. తాత, తండ్రి, ఇద్దరు కొడుకులుగా బన్నీ కనిపించనున్నారని.. మొత్తం నాలుగు వేర్వేరు క్యారెక్టర్స్‌తో అలరించడానికి రెడీ అవుతున్నారని అంటున్నారు. ఇందులో దీపికా పదుకొనే హీరోయిన్‌గా నటిసున్నారు. రష్మిక మందన, మృణాల్ ఠాకూర్, జాన్వీ కపూర్ వంటి మరో ముగ్గురు కథానాయికలు ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్ లో భాగమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. సాయి అభ్యంకార్ ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు.



## కాకా' 'విశ్వంభర'.. నిర్మాతలతో మెగాస్టార్ మీటింగ్..!

**జై భీమ్ న్యూస్, సినిమా :**

చిరంజీవి నటిస్తున్న 'విశ్వంభర', 'కాకా' చిత్రాల సంక్రాంతి విడుదలపై గత కొన్ని రోజులుగా వస్తున్న వార్తలకు తెరపడింది. యూవీ క్రియేషన్స్ నిర్మాత విక్రమ్ రెడ్డి, కెవిఎన్ ప్రొడక్షన్స్ అధినేత వెంకట్ కె. నారాయణలతో భేటీ అయిన చిరంజీవి.. సంక్రాంతి బరిలో 'కాకా' చిత్రమే దిగుతుందని స్పష్టం చేశారు. ప్లాన్ చేసినట్లుగానే జనవరి 13న 'కాకా' గ్రాండ్‌గా థియేటర్లలోకి రానుండగా, పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తయిన 'విశ్వంభర' విడుదల తేదీపై సందిగ్ధత కొనసాగుతోంది.మెగాస్టార్ చిరంజీవి చేతిలో ప్రస్తుతం రెండు సినిమాలు ఉన్నాయి. వాటిల్లో 'విశ్వంభర' మూవీ షూటింగ్ కంప్లీట్ చేసుకొని, పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. 'కాకా' సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. 2027 సంక్రాంతి కానుకగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. అయితే 'కాకా' ప్లేస్ లో 'విశ్వంభర' వచ్చే అవకాశాలు ఉన్నాయంటూ గత కొన్ని రోజులుగా వార్తలు ప్రచారంలో ఉన్నాయి. వీటిపై తాజాగా క్లారిటీ ఇచ్చారు.'కాకా' సినిమా కోసం జనవరి 13వ తేదీని ఫిక్స్ చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు ఎంతోకాలంగా సెట్స్ మీద ఉన్న 'విశ్వంభర' గ్రాఫిక్ వర్క్ కంప్లీట్ అవ్వడంతో, ఓటీటీ డీల్ కూడా లాక్ అయిపోయింది. దీంతో ఎప్పుడు విడుదల చేస్తారనే చర్చలు మొదలయ్యాయి. ఈ క్రమంలో 'విశ్వంభర' చిత్రాన్ని సంక్రాంతి బరిలో నిలపాలనే ఆలోచన చేశారు. దీంతో 'కాకా' వెనక్కి వెళ్లనుందనే టాక్ స్ప్రెడ్ అయిపోయింది.ఈ నేపథ్యంలో యూవీ క్రియేషన్స్ నిర్మాత విక్రమ్ రెడ్డి, ఖుచీ ప్రొడక్షన్స్ అధినేత వెంకట్ కె. నారాయణలతో చిరంజీవి భేటీ అయ్యారు. ఇద్దరు నిర్మాతలతో మాట్లాడి సంక్రాంతి సినిమాపై క్లారిటీ ఇచ్చారు. 'కాకా' సినిమానే వచ్చే పెద్ద పండక్కి విడుదల చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. ముందుగా ప్లాన్ చేసినట్టుగానే జనవరి 13న 'కాకా' సినిమా వస్తుందని స్పష్టం చేశారు. చిరుతో విక్రమ్ రెడ్డి, వెంకట్ కె. నారాయణ కలిసి ఉన్న ఫొటోని పంచుకున్నారు. దీంతో 'విశ్వంభర' విడుదలపై ఎప్పటిలాగే సందిగ్ధత ఏర్పడింది.

## కేంద్ర సెన్సార్ బోర్డులో కీలక మార్పులు



**జై భీమ్ న్యూస్, సినిమా :**

అక్కినేని నాగార్జున మేనకోడలు సుప్రియ యార్లగడ్డకు సెన్సార్ బోర్డులో చోటుదక్కింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్‌ను పునర్వ్యవ స్థీకరిస్తూ కేంద్ర సమాచార, ప్రసారాల మంత్రిత్వ శాఖ తాజాగా కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఛైర్మన్ శశి శేఖర్ వేంపటి నేతృత్వంలో మొత్తం 18 మంది సభ్యులతో కూడిన నూతన బోర్డును కేంద్రం అధికారికంగా ప్రకటించింది. ఇందులో టాలీవుడ్ నిర్మాత, వ్యాపారవేత్త సుప్రియ యార్లగడ్డకు స్థానం దక్కింది.సుప్రియ యార్లగడ్డతో పాటు సినీ, కళారంగాలకు చెందిన పలువురు ప్రముఖులకు జదీఖీజ కొత్త ప్యానెల్‌లో చోటు దక్కింది. నటి ప్రీతి జింటా, పల్లవి జోషి, రూపాలీ గంగూలీ, నటుడు సునీల్ శెట్టి, పంకజ్ త్రిపాఠి, మనోజ్ జోషి, ప్రసేన్‌జిత్ ఛటర్జీ, దర్శకుడు ప్రియదర్శన్, గ్రామీ అవార్డు గ్రహీత రిక్కీ కేజ్, వినోద్ అనుపమ్, అభిషేక్ జైన్, హన్స్‌రాజ్ హన్స్, యతీంద్ర మిశ్రా, నీలా మాధబ్ పాండా, నిషిగంధ వాడ్, వామన్ కేంద్రే, రమేష్ పతాంగేలను తదితరులను ఇతర సభ్యులుగా నియమించారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా
శుక్రవారం 18- 09- 2026
www.jaibheemtv.com




# శరీరానికి మేలు

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం :**
ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడం, శరీరంలోని విషవ దార్థాలను తొలగించడం, బరువు తగ్గడం వంటి ప్రయోజ నాలు కలుగుతాయనే ప్రచారంతో హెర్బల్ డిటాక్స్ డ్రింక్స్, డిటాక్స్ టీలు, గ్రీన్ జ్యూస్‌లు ఇటీవలి కాలంలో బాగా ప్రాచుర్యం పొందాయి. అయితే వీటిని తరచూ తీసుకోవడం వల్ల శరీరానికి మేలు కంటే కొన్ని సందర్భాల్లో హాని కలిగే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మన శరీరంలోనే కాలేయం, మూత్రపిండాలు సహజమైన డిటాక్స్ వ్యవస్థగా పనిచేస్తాయి. కాలేయం రసాయనాలు, మందులు, వ్యర్థ పదార్థాలను విచ్ఛిన్నం చేస్తుండగా, మూత్రపిండాలు ప్రతిరోజూ పెద్ద మొత్తంలో రక్తాన్ని వడపోసి వ్యర్థాలను తొలగించడంతోపాటు శరీరంలోని ద్రవాల సమతుల్యతను నియంత్రిస్తాయి. అందువల్ల ప్రత్యేకంగా డిటాక్స్ డ్రింక్స్ తీసుకోవాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు.

**కొంత కాలం వరకు మాత్రమే ప్రభావం..**
కొన్ని హెర్బల్ డిటాక్స్ పానీయాల్లో డాండెలియన్, జునిపర్, హార్స్‌టెయిల్ వంటి సహజ మూత్ర విసర్జక పదార్థా లు ఉంటాయి. ఇవి శరీరం నుంచి నీటిని వేగంగా బయ టకు పంపుతాయి. దీంతో కొంతకాలం బరువు తగ్గినట్లు కనిపించినా అది కొవ్వు తగ్గడం కాదని శరీరంలోని నీరు తగ్గ డం మాత్రమే అవుతుందని నిపుణులు చెబుతున్నారు. అధిక ంగా నీరు కోల్పోవడం వల్ల డీహైడ్రేషన్ ఏర్పడి రక్త పరి మాణం తగ్గుతుంది. ఇది మూత్ర పిండాల పనితీరుపై ఒత్తిడి ని పెంచుతుంది. అలాగే కొన్ని గ్రీన్ జ్యూస్‌లు, సాంద్రీకృత మొక్కల సారాల్లో ఆక్సలేట్లు అధికంగా ఉంటాయి. ఇవి కాల్షియంతో కలిసి మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే ప్ర మాదాన్ని పెంచడంతోపాటు కొన్ని సందర్భాల్లో మూత్రపిం డాలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది. డిటాక్స్ టీలలో ఉండే సెన్నా, కాస్కారా వంటి సహజ విరే చన పదార్థాలను ఎక్కువకాలం తీసుకోవడం వల్ల విరేచ నాలు, జీర్ణ సమస్యలు ఏర్పడి శరీరంలోని పొటాషియం, సోడియం వంటి ముఖ్యమైన ఖనిజాలు తగ్గిపోతాయి. ఎలక్ట్రోలైట్ల సమతుల్యత మూత్రపిండాల సాధారణ పనితీ రుకు ఎంతో అవసరం. మరోవైపు, సరైన నియంత్రణ లేని కొన్ని హెర్బల్ ఉత్పత్తుల్లో వాటి పదార్థాల పూర్తి వివరాలు స్పష్టంగా ఉండవు. లికోరైస్ రూట్ వంటి కొన్ని మూలికలు రక్తపోటును పెంచి మూత్రపిండాల పనితీరుపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇప్పటికే మూత్రపిండాల సమస్య లు ఉన్నవారు, ప్రతిరోజూ మందులు వాడేవారు, వృద్ధులు ఇటువంటి ఉత్పత్తులతో మరింత జాగ్రత్తగా ఉండాలి. మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రత్యేకమైన డిటాక్స్ పానీయాలపై ఆధారపడాల్సిన అవసరం లేదు. రోజంతా తగినంత నీరు తాగడం, ఉప్పు తీసుకునే పరిమాణాన్ని నియంత్రించడం, సమతుల్యమైన పోషకాహారం తీసు కోవడం వంటి సాధారణ అలవాట్లు ఎంతో ఉపయో గకరంగా ఉంటాయి. ఇబుప్రోఫెన్ వంటి నొప్పి నివారణ మందులను వైద్యుల సూచన లేకుండా తరచూ ఉపయోగించ కుండా జాగ్రత్త పడాలి. అధిక శక్తి కలిగిన హెర్బల్ సప్లిమెంట్లు లేదా డిటాక్స్ ఉత్పత్తులను ఉపయోగించే ముం దు వైద్యులను సంప్రదించడం మంచిది. శరీరంలోని సహ జమైన డిటాక్స్ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడమే మూత్ర పిండాల సంరక్షణకు ముఖ్యమైన మార్గమని వారు సూచిస్తున్నారు.

## రొమ్ము క్యాన్సర్..

# చికిత్సలో కీలకం

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం :**
రొమ్ము క్యాన్సర్ చికిత్సలో కీలకమైన మార్పుకు అమెరికా ఆహార, ఔషధ ని యంత్రణ సంస్థ అనుమతి ఇచ్చింది. అడ్వా న్స్‌డ్ రొమ్ము క్యాన్సర్ ఉన్న కొంతమంది రోగులకు ఉపయోగించే క్యామిజెస్ట్రాంట్ అనే ఔషధానికి వేగవంతమైన అనుమతి లభించింది. హార్మోన్ రిసెప్టర్ పాజిటివ్, హెచ్‌ఈఆర్2 నెగెటివ్ స్థానికంగా అభివృద్ధి చెందిన లేదా ఇతర ప్రాంతాలకు వ్యాపించిన రొమ్ము క్యాన్సర్‌లో, హార్మోన్ చికిత్సతోపాటు సీడీకే4 లేదా సీడీకే 6 నిరోధక మందులు తీసుకుంటున్న సమయంలో ఈఎస్ఆర్1 జన్యు మార్పు కనిపించిన వారికి ఈ ఔషధాన్ని ఉపయోగించవచ్చు. ఈ అనుమతి ప్రత్యేకత ఏమిటంటే, స్కాన్లలో క్యాన్సర్ మళ్లీ అభివృద్ధి చెందుతున్నట్లు కనిపించకముందే రక్త పరీక్ష ద్వారా చికిత్సకు నిరోధకత పెరుగుతోందని గుర్తించి మందును మార్చుకునే అవకాశం కల్పించడం.క్యామిజెస్ట్రాంట్ నోటి ద్వారా తీసుకునే ఔషధం.

ఇది ఈస్ట్రోజెన్ గ్రాహకాలను లక్ష్యంగా చేసుకుని, హార్మోన్ ఆధారిత క్యాన్సర్ కణాల పెరుగుదలకు ఈస్ట్రోజెన్ ఇచ్చే ప్రేరణను అడ్డుకుంటుంది. ఈ ఔష ధాన్ని అబెమాసిక్లిబ్, పాల్బోసిక్లిబ్ లేదా రిబోసిక్లిబ్ వంటి సీడీకే4, 6 నిరోధక మం దుల్లో ఒకదానితో కలిపి ఉపయోగించేం దుకు అనుమతి ఉంది. ఈఎస్ఆర్1 జన్యు మార్పు అనేది అరొమాటేజ్ నిరోధక మం దులతో చేసే హార్మోన్ చికిత్సకు క్యాన్సర్ కణాలు నిరోధకతను పెంచుకునే మార్గాల్లో ఒకటి. వ్యాధి మొదట గుర్తించిన సమయం లో ఈ మార్పు చాలా అరుదుగా కనిపించినప్పటికీ, చికిత్స తర్వాత క్యాన్సర్ పురోగమించినప్పుడు దీని అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని అమెరికా నియంత్రణ సంస్థ పేర్కొంది.



**చికిత్స నిరోధకతను గుర్తించవచ్చు..**
ఈ చికిత్సలో రక్త నమూనాలోని ప్రసరణలో ఉండే క్యాన్సర్ కణాల జన్యు పదార్థాన్ని పరీక్షిస్తారు. క్యాన్సర్ కణాలు రక్తంలోకి విడుదల చేసే చిన్న డీఎన్ఏ ముక్కల్లో చికిత్సకు నిరోధకతకు సంబంధించిన జన్యు మార్పులను గుర్తించవచ్చు. మూడో దశ సెరెనా–6 అధ్యయనంలో 315 మంది హార్మోన్ రిసెప్టర్ పాజిటివ్, హెచ్‌ఈఆర్2 నెగెటివ్ స్థానికంగా అభివృద్ధి చెందిన లేదా వ్యాపించిన రొమ్ము క్యాన్సర్ రోగులను పరిశీలించారు. రక్తంలో ఈఎస్ఆర్1 మార్పు కనిపించినా స్కాన్లలో క్యాన్సర్ పురోగతి కనిపించని సమయంలో కొంతమందికి క్యామిజెస్ట్రాంట్‌తో చికిత్స మార్చారు. ఈ గ్రూపులో క్యాన్సర్ పురోగతి చెందకుండా ఉన్న మధ్యస్థ కాలం 16 నెలలుగా ఉండగా, పాత చికిత్స కొనసాగించిన వారిలో అది 9.2 నెలలుగా నమోదైంది.అయితే ఈ ఔషధానికి లభించిన అనుమతి వేగవంతమైన అనుమతి కావడంతో దాని ప్రయోజనాలను నిర్ధారించేందుకు మరిన్ని అధ్యయనాలు అవసరం. ప్రాథమిక ఫలితాలను పరిశీలించే సమయంలో మొత్తం జీవనకాలానికి సంబంధించిన సమాచారం ఇంకా పూర్తిగా అందుబాటులో లేదు. రక్తంలో ప్రసరణలో ఉన్న క్యాన్సర్ కణాల డీఎన్ఏ ద్వారా చికిత్సకు నిరోధకతను స్కాన్లలో మార్పులు కనిపించకముందే గుర్తించి చికిత్స మార్చుకునే విధానానికి ఇది తొలి నియంత్రణ అనుమతిగా పేర్కొన్నారు. అయితే ఈ అనుమతి కొనసాగాలంటే అదనపు అధ్యయనాల ద్వారా ఔషధం అందించే వైద్య ప్రయోజనం నిర్ధారించాల్సి ఉంటుందని పరిశోధకులు తెలియజేస్తున్నారు.

## క్యాన్సర్‌ను పసిగడుతున్న

# శునకాలు..?

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం :**
క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే చికిత్స మరింత ప్రభావవంతంగా ఉండే అవకాశం ఉంటుంది. అయితే ఖరీదైన పరీక్షలు, వైద్య సదుపాయాల కొరత కారణంగా అనేక మంది రోగుల్లో వ్యాధి ముదిరిన తర్వాతే క్యాన్సర్ నిర్ధారణ అవుతోంది. ఈ నేపథ్యంలో కుక్కల అద్భుతమైన వాసన గుర్తించే సామర్థ్యాన్ని కృత్రిమ మేధతో అనుసంధానించి క్యాన్సర్‌ను గుర్తించే చవకైన, శరీరంలో ఎలాంటి జోక్యం లేని పరీక్షను అభివృద్ధి చేసేందుకు బెంగళూరుకు చెందిన ఒక సంస్థ ప్రయత్నిస్తోంది. బెంగళూరు శివార్లలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో క్లోయీ అనే కుక్కకు మనుషుల శ్వాసలో క్యాన్సర్‌కు సంబంధించిన వాసనలను గుర్తించే శిక్షణ ఇస్తున్నారు. కుక్క శరీరానికి ప్రత్యేకంగా రూపొందించిన త్రీడీ ముద్రిత హెల్మెట్, సెన్సార్లతో కూడిన పరికరాలను అమర్చారు. కుక్క వాసనను గుర్తించే సమయంలో దాని మెదడు కార్యకలాపాలు, శ్వాస, శరీర కదలికలను నమోదు చేసి, వాటిని కృత్రిమ మేధ ద్వారా విశ్లేషించే విధానాన్ని సంస్థ అభివృద్ధి చేస్తోంది.క్యాన్సర్ పరీక్షలు చేయించుకోండి. కుక్కలకు మనుషులతో పోలిస్తే వాసనలను గుర్తించే సామర్థ్యం ఎంతో ఎక్కువగా ఉంటుంది. కుక్కలు దాదాపు 30 కోట్ల వాసన గ్రాహకాలను కలిగి ఉంటే, మనుషుల్లో వాటి సంఖ్య సుమారు 50 లక్షలుగా ఉంటుంది. వ్యాధుల కారణంగా మన శరీరం నుంచి విడుదలయ్యే కొన్ని రసాయనాల్లో మార్పులు చోటుచేసుకోవడం వల్ల ప్రత్యేకమైన వాసనలు ఏర్పడవని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఈ ప్రత్యేకమైన వాసనలను కుక్కలు గుర్తించగలవనే ఆలోచనతో క్యాన్సర్ గుర్తింపుపై పరిశోధనలు జరుగుతున్నాయి. ఈ విధానంలో రోగులు కుక్కలను నేరుగా కలవాల్సిన అవసరం ఉండదు.

ముందుగా సు మారు 10 నిమిషాల పాటు పత్తితో తయా రు చేసిన మాస్క్‌లోకి శ్వాసను వదలాలి. అ నంతరం ఆ మాస్క్‌ను ఒక సంచిలో భద్ర పరిచి ప్రయోగశాలకు తరలిస్తారు. అక్కడ శిక్షణ పొందిన కుక్కలు ఆ నమూనాలను పరిశీలిస్తాయి.విద్యాసదస్సులలో చేరండిఒక గంటలో కుక్కలు వేలసార్లు వాసన పీల్చ గలవని సంస్థ ప్రతినిధులు చెబుతు న్నారు. ఒక్కోసారి వాసన పీల్చినప్పుడు ఒక్కో నమూ నాను పరిశీలించే అవకాశం ఉంటుంది. కుక్క స్పందనను మాత్రమే కాకుండా, దాని మెదడు కార్యకలాపాలు, శ్వాస, శరీర భాష



వంటి అంశాలను కూడా సెన్సార్ల ద్వారా నమోదు చేసి సమాచారంగా మార్చడం ఈ విధానంలో కీలకమైన అంశం. కర్ణాటకలోని ఆరు ఆసుపత్రుల్లో 1,500 మందికి పైగా పాల్గొన్న ఓ అధ్యయనాన్ని సంస్థ ఇటీవల నిర్వహించింది. ఏడు ప్రధాన రకాల క్యాన్సర్లను గుర్తించడంలో 90 శాతానికి పైగా కచ్చితత్వాన్ని సాధించినట్లు సంస్థ తెలిపింది. అయితే ఈ ఫలితాలను మరింత పెద్ద సంఖ్యలో వ్యక్తులపై నిర్వహించే అధ్యయనాలతో నిర్ధారించాల్సిన అవసరం ఉందని క్యాన్సర్ నిపుణులు అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఈ విధానం ప్రారంభ దశలో ఆశాజనకంగా కనిపిస్తున్నప్పటికీ, దీనిపై తుది నిర్ణయానికి రావడానికి మరింత విస్తృత స్థాయిలో పరిశోధనలు అవసరమని నిపుణులు చెబుతున్నారు. ప్రయోగాత్మక అధ్యయనాల్లో మంచి ఫలితాలు రావడం, వాస్తవ ప్రపంచంలో రోగులకు ఈ సాంకేతికత ఎంతవరకు ఉపయోగపడుతుందనేది వేర్వేరు అంశాలని వారు పేర్కొంటున్నారు.ఈ సంస్థ వాణిజ్య పరంగా ఈ సాంకేతికతను వచ్చే ఏడాది ప్రారంభించాలని లక్ష్యంగా నిర్ణయించుకుంది. అలా జరిగితే జర్మనీ, ఇజ్రాయెల్‌కు చెందిన సంస్థల తర్వాత ఈ తరహా సాంకేతికతను వాణిజ్య స్థాయిలో అందించే మూడో సంస్థగా నిలిచే అవకాశం ఉందని సంస్థ తెలిపింది. ప్రస్తుతం పరిశోధన కోసం ప్రభుత్వ వైద్య సంస్థలతో కలిసి పనిచేస్తోంది. ఈ సంస్థకు కొన్ని పెట్టుబడి సంస్థల నుంచి కూడా మద్దతు లభిస్తోంది.

క్యాన్సర్‌తో పాటు పార్కిన్సన్స్ వ్యాధి, కోవిడ్ 19 వంటి ఇతర అనారోగ్యాలను కూడా కుక్కలు వాసన ద్వారా గుర్తించగలవని ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న పరిశోధనలు సూచిస్తున్నాయి. అయితే వీటిని సాధారణ వైద్య పరీక్షలకు ప్రత్యామ్నాయంగా ఉపయోగించాలంటే మరిన్ని శాస్త్రీయ ఆధారాలు, విస్తృత స్థాయి పరీక్షలు అవసరం. ఈ పరిశోధనలో భాగంగా మొత్తం 15 కుక్కలకు శిక్షణ ఇస్తున్నారు. వాటిలో ఎక్కువగా బీగల్ జాతి కుక్కలు ఉండగా, కొన్ని మాలినోయిస్, షెపర్డ్ జాతుల మిశ్రమ కుక్కలు కూడా ఉన్నాయి. కొన్ని కుక్కలను దత్తత ద్వారా తీసుకోగా, మరికొన్నింటిని చట్టబద్ధమైన పెంపకందారుల నుంచి తీసుకున్నారు. అయితే వాసన గుర్తించే సామర్థ్యం, శిక్షణకు అనుకూలత వంటి అంశాలను పరిశీలించిన తర్వాత అత్యుత్తమంగా పనిచేసే కుక్కలను మాత్రమే ఎంపిక చేస్తున్నారు.ఆరోగ్య పరీక్షలు బుక్ చేయండి

**శిక్షణ కేంద్రంగా స్నిఫ్ స్పేస్..**
కుక్కలకు శిక్షణ ఇచ్చే కేంద్రాన్ని స్నిఫ్‌స్పేస్‌గా పిలుస్తున్నారు. అక్కడ మానవ నమూనాలను పరిశీలించేందుకు ప్రత్యేక వేదికలను ఏర్పాటు చేశారు. కుక్క సరైన నమూనాను గుర్తించినప్పుడు దానికి ఆహారాన్ని బహుమతిగా అందించే విధానాన్ని ఉపయోగిస్తున్నారు. కుక్కలు ఏదైనా నమూనాను గుర్తించినప్పుడు వాటి స్పందన ఒక్కో రకంగా ఉంటుంది. కొన్ని కుక్కలు నేరుగా బహుమతి వచ్చే పరికరం వద్దకు పరుగెత్తుతుండగా, మరికొన్ని అక్కడే నిలబడటం లేదా ఉత్సాహంతో నమూనాను గోళ్లతో తాకడం వంటివి చేస్తాయి. కుక్కల స్పందన ఏ విధంగా ఉన్నా, వాటి ప్రవర్తనలోని నమూనాలను కృత్రిమ మేధ సాంకేతికత స్థిరంగా విశ్లేషించగలిగితే వ్యాధి గుర్తింపులో ఉపయోగపడే సమాచారాన్ని పొందవచ్చని పరిశోధకులు భావిస్తున్నారు. తక్కువ ఖర్చుతో, సులభంగా నిర్వహించగలిగే ప్రారంభ దశ పరీక్షగా ఈ విధానం భవిష్యత్తులో ఉపయోగపడుతుందా అనేది మరిన్ని పరిశోధనలు, వాస్తవ ప్రపంచ పరీక్షల తర్వాతే స్పష్టమవుతుంది.